మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 31 | మంగళవారం | 01 - 07 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు



3లో..




## ఏపీని టెక్ హబ్‌గా

# తీర్చిదిద్దుతాం

- విజయవాడలో క్వాంటమ్ వ్యాలీపై జాతీయ స్థాయి వర్క్‌షాప్
- అమరావతిలో క్వాంటమ్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం ప్రకటన
- భవిష్యత్ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపు

మన గళం, అమరావతి : రాజధాని అమరావతిని అధునాతన సాంకేతిక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఏపీలోని కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. భవిష్యత్ టెక్నాలజీగా భావిస్తున్న క్వాంటమ్ కంప్యూటింగ్ రంగంలో ఏపీని అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో అమరావతిలో క్వాంటమ్ పార్క్‌ను ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రభుత్వంతో కలిసి ఈ బృహత్తర ప్రాజెక్టులో పాలుపంచుకునేందుకు టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలు ముందుకు రావడం విశేషం. విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం సోమవారం 'క్వాంటమ్ వ్యాలీ' అనే అంశంపై జాతీయ స్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన పలువురు పారిశ్రామికవేత్తలు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రభుత్వంతో చేతులు కలిపిన టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ సంస్థలకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తాను గతంలో సీఎంగా ఉన్నప్పటి అనుభవాలను చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "నేను తొలిసారి సీఎంగా బాధ్యతలు చేపట్టే సమయానికి ఐటీ పరిశ్రమ వేగంగా విస్తరిస్తోంది. అప్పట్లో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో సమావేశమై ఐటీ అభివృద్ధిపై చర్చించాను. పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించాలని ఎల్ అండ్ టీ సంస్థను కోరాను. ఆ స్ఫూర్తితోనే ఇప్పుడు అమరావతిని అభివృద్ధి చేస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఐటీ హబ్‌గా

2లో..

---

### సిగాచి కెమికల్స్‌లో పేలుడు

## ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా



మన గళం, న్యూఢిల్లీ : సంగారెడ్డి జిల్లా ఇండస్ట్రియల్ పార్కులోని సిగాచి కెమికల్స్ పరిశ్రమలో పేలుడు ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం

2లో..

---



### కర్ణాటకకు కొత్త

## ముఖ్యమంత్రి?

- నిర్ణయం అధిష్టానానిదేనన్న ఖర్గే
- త్వరలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అవకాశమని ఎమ్మెల్యేల ప్రకటనలు

మన గళం డెస్క్ : కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు ఉంటుందంటూ కొంతకాలంగా జరుగుతున్న ప్రచారానికి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు మరింత ఊతమిచ్చాయి. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలను ఆయన

2 లో..

---

### విమానాశ్రయాలకు ఆగని

## బాంబు బెదిరింపులు




మన గళం, న్యూఢిల్లీ : దేశంలో బాంబు బెదిరింపులు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా మూడు విమానాశ్రయాలకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ఆగ్రా, కర్ణాటకలోని హుబ్బళ్లి, మధ్యప్ర దేశ్‌లోని జబల్పూర్ ఎయిర్‌పోర్ట్స్‌కు

2లో..

---

### టీచర్‌పై నారా లోకేశ్

## ప్రశంసలు

- పిల్లలను ప్రభుత్వ బడికి పంపుతున్న వాసుదేవరావును ప్రశంసించిన మంత్రి
- దేశానికే దిక్సూచిగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొద్దామని పిలుపు



మన గళం, అమరావతి : ప్రభుత్వ పాఠశాలల ముందు నో అడ్మిషన్ బోర్డులు చూస్తుంటే ఇది కదా తాను కోరుకున్న మార్పు అనిపిస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. రాజకీయాలకు దూరంగా, సమగ్ర విద్యకు దగ్గరగా విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి, సమస్యలను పరిష్కరించి విద్యాలయాలుగా పాఠశాలలను తీర్చిదిద్దిన కష్టం రాజాం

---

### బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా

## మాధవ్ పేరు ఖరారు

- అందరి అభిప్రాయాల మేరకు మాధవ్ పేరు ఖరారు



మన గళం, విజయవాడ : ఏపీ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్ పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. అందరి అభిప్రాయాల మేరకు మాధవ్ పేరు ఖరారు చేసినట్లు సమాచారం. అయితే అధికారికంగా వెల్లడించే వరకు పేరు చెప్పవద్దని కమలం పార్టీ నాయకులకు అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. ఏపీ బీజేపీ చీఫ్ ఎంపిక నేపథ్యంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ కొత్త బాస్‌పై మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నేడు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయ్యిందన్నారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితిని బట్టి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అధ్యక్ష పదవికి పేరు నిర్ణయం జరిగిపోయిందని చెప్పారు. కార్యకర్తలు, నాయకుల అభీష్టం మేరకు పేరు ఖరారైందన్నారు. అధికారికంగా అధ్యక్షుడి పేరు ప్రకటించడమే మిగిలి ఉందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. బీజేపీ ఎన్నికల నియమావళికి అనుగుణంగా అధ్యక్ష ఎంపిక జరుగుతుందని కేంద్రమంత్రి శ్రీనివాస

2 లో..

---

### ఆయిల్ ట్యాంకర్

## నౌకకు ప్రమాదం



- 14 మంది భారతీయులను కాపాడిన నేవీ
- సహాయం కోసం రంగంలోకి దిగిన భారత నౌకాదళ నౌక ఐఎన్ఎస్ తబార్

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో భారీ అగ్నిప్రమాదానికి గురైన ఒక ఆయిల్ ట్యాంకర్‌కు భారత నౌకాదళం అండగా నిలిచింది. ప్రమాదంలో చిక్కుకున్న 14 మంది భారతీయ సిబ్బందిని రక్షించేందుకు వేగంగా స్పందించి, సహాయక

2 లో..

---



### చంద్రబాబు, జగన్ ఇద్దరూ ప్రధానమంత్రికి

## దాసోహమయ్యారు

- మోదీని నిలదీసే ధైర్యం వారికెక్కడిది
- జగన్, చంద్రబాబులపై వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు

మన గళం, అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, వైసీపీ అధినేత జగన్ ఇద్దరూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి దాసోహమయ్యారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై కేంద్రాన్ని ప్రశ్నించే సత్తా ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆమె

---

### తిరుపతిలో ఇద్దరు యువకుల

## మృతదేహాలు కలకలం



మన గళం, తిరుపతి : తిరుపతిలో ఇద్దరు యువకుల మృతదేహాలు కలకలం రేపుతున్నాయి. తిరుచానూరు రంగనాథం వీధిలో ఓ కారులో ఇద్దరు యువకుల డెడ్ బాడీలు లభ్యమయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో కారులోనే నిద్రపోయిన ఇద్దరు యువకులు అందులోనే చనిపోయినట్లు తెలుస్తోంది. కారులో పెట్రోల్ లేకపోవడంతో పాటు ఇంజన్ ఆగిపోయిన కారణంగా ఊపరి ఆడకపోవడంతో ఆ ఇద్దరు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతులు బుచ్చినా

2 లో..

---

## నెల్లూరు జిల్లాలో దారుణం

- భార్యపై కత్తితో దాడి చేస్తుండగా అడ్డుకున్న అత్తమామలు
- అడ్డుకునేందుకు ప్రయత్నించిన అత్తమామలను నరికి చంపిన అల్లుడు



మన గళం, నెల్లూరు : శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. మద్యం మత్తులో భార్యపై దాడి చేసిన వ్యక్తి అడ్డువచ్చిన అత్తమామలనూ నరికేశాడు. దుత్తలూరులోని ఎస్టీ కాలనీలో ఈ ఘటన జరిగింది. వివరా ల్లోకి వెళితే, ఏలూరి వెంగయ్య, అంకమ్మ భార్యాభర్తలు. మద్యం మత్తులో ఉన్న వెంగయ్య భార్యపై కోపంతో ఆమెపై కత్తితో దాడి చేశాడు. అడ్డుకునేం దుకు యత్నించిన మామ కంజయ్య, అత్త జయమ్మనూ నరికే శాడు. దీంతో అత్తమామలు అక్కడికక్కడే మృతిచెం దారు. భార్య అంకమ్మకు తీవ్రగాయా లయ్యాయి. ఆమెను ఉదయగిరి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అంకమ్మ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. నిందితుడు వెంగయ్య పరారీలో ఉన్నాడు.

# విమానాశ్రయాలకు ఆగని బాంబు బెదిరింపులు




బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈమెయిల్స్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ బెదిరింపులపై ఆయా ఎయిర్‌పోర్ట్స్ అధికారులు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు విమానాశ్రయాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్ట్స్ ప్రాంగణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. అవి బూటకపు బెదిరింపులుగా అధికారులు తేల్చారు. ఈ మేరకు ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈమెయిల్ ఐడీ ఆధారంగా బెదిరింపులకు పాల్పడిన వ్యక్తులను పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఆయిల్ ట్యాంకర్ నౌకకు ప్రమాదం

**మొదటి పేజీ తరువాయి** చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో ఉన్న ఐఎన్ఎస్ తబార్ నౌక, అత్యవసర సందేశం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని తన కర్తవ్యాన్ని నిర్వర్తించింది. వివరాల్లోకి వెళ్తే, పలావు దేశానికి చెందిన 'ఎంటీ యీ చెంగ్ 6' అనే ఆయిల్ ట్యాంకర్, భారత్‌లోని కాండ్లా పోర్టు నుంచి ఒమన్‌లోని షినాస్‌కు బయలుదేరింది. ఈ నౌక గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ప్రయాణిస్తుండగా నిన్న దాని ఇంజిన్ రూమ్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ అగ్నిప్రమాదం కారణంగా నౌకలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో ట్యాంకర్ సముద్రంలో నిస్సహాయ స్థితిలో ఆగిపోయింది. ఆ సమయంలో ట్యాంకర్‌లో 14 మంది భారతీయ సిబ్బంది ఉన్నారు. ప్రమాదాన్ని గుర్తించిన వెంటనే ట్యాంకర్ సిబ్బంది అత్యవసర సహాయం కోసం సందేశాలు పంపారు. అదే సమయంలో గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో మిషన్‌లో ఉన్న భారత నౌకాదళానికి చెందిన స్టెల్త్ ఫ్రిగేట్ ఐఎన్ఎస్ తబార్‌కు ఈ సమాచారం అందింది. ప్రమాద తీవ్రతను గ్రహించిన ఐఎన్ఎస్ తబార్ సిబ్బంది ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆ ట్యాంకర్ ఉన్న ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ఘటనపై భారత నౌకాదళం అధికారికంగా స్పందించింది. "గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో విధుల్లో ఉన్న మా ఐఎన్ఎస్ తబార్ నౌక నిన్న ఎంటీ యీ చెంగ్ 6 నుంచి వచ్చిన అత్యవసర సందేశానికి స్పందించింది" అని నేవీ తమ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. భారత్ నుంచి ఒమన్ వెళ్తున్న ఈ నౌకలో 14 మంది భారత సిబ్బంది ఉన్నారని, ఇంజిన్ రూమ్‌లో మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగిందని వివరించింది. ఐఎన్ఎస్ తబార్ నౌక సకాలంలో స్పందించి, ట్యాంకర్‌లోని సిబ్బందికి అవసరమైన సహాయాన్ని అందించిందని వెల్లడించింది.

## సిగాచి కెమికల్స్‌లో పేలుడు
# ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి

**మొదటి పేజీ తరువాయి** చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పేలుడు ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన ఒక్కో కుటుంబానికి రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి కింద ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# బీజేపీ ఏపీ అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ పేరు ఖరారు

**మొదటి పేజీ తరువాయి** వర్మ తెలిపారు. బీజేపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈరోజు నామినేషన్లు వేయడం, సాయంత్రం ఉపసంహరణ జరుగుతుందన్నారు. రేపు అధికారికంగా అధ్యక్షుని పేరు ప్రకటిస్తారన్నారు. రెండేళ్ల పదవీ కాలం ముగియడంతో ఈ ఎన్నిక జరుగుతోందని చెప్పారు. అధిష్టానం నిర్ణయాలను అందరూ గౌరవిస్తారని.. స్వాగతిస్తారని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వెల్లడించారు.

# టీచర్‌పై నారా లోకేశ్ ప్రశంసలు



**మొదటి పేజీ తరువాయి** నియోజకవర్గం డోలపేటకు చెందిన టీచర్ డోల వాసుదేవరావు లాంటి వారిని చూసి మర్చిపోతామన్నారు. ఈ మాస్టారు తన పిల్లలు ఇద్దరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తున్నారన్నారు. ఒక ఉపాధ్యాయుడు తన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తుంటే, మనం ఎందుకు చదివించకూడదని ప్రజల్లో ఆలోచన రేకెత్తించిన వాసు మాస్టర్‌కి అభినందనలు చెప్పారు. మన బడికి మనమే అంబాసిడర్స్?గా నిలుద్దామని, అంతా కలిసి దేశానికే దిక్సూచిగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తీసుకొద్దామని లోకేశ్ పిలుపునిచ్చారు. కాగా విజయనగరం జిల్లాలో పలువురు విద్యాలయాల్లో చేస్తున్న పనులు పలువురి నుంచి ప్రశంసలు అందుకుంటున్నాయి. మీ పిల్లల భవితకు బాధ్యత తమది అని, సర్కారు బడిలో చేర్పించండి అంటూ భరోసా కల్పిస్తున్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివిస్తూ పదిమందికీ నమ్మకం కలిగిస్తూ, స్ఫూర్తిబాట పరుస్తున్నారు. అందులో రాజాం నియోజకవర్గం డోలపేటకు చెందిన వాసుదేవరావు ఒకరు. గడిముడిదాం ప్రాథమికోన్నత పాఠశాలలో ఈయన హిందీ పండితుడిగా పనిచేస్తున్నారు. తాను విధులు నిర్వర్తిస్తున్న పాఠశాలలోనే తన కుమార్తె నాలుగో తరగతి చదువుతోంది. కుమారుడు డోలపేట ఎంపీపీ పాఠశాలలో రెండవ తరగతి చదువుతున్నాడు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం కలిగేలా పిల్లలను ఇక్కడే చదివిస్తున్నట్లు ఈ హిందీ ఉపాధ్యాయుడు తెలిపారు.

# కర్ణాటకకు కొత్త ముఖ్యమంత్రి?

**మొదటి పేజీ తరువాయి** ఖండించకపోవడం గమనార్హం. ఈ వ్యవహారానికి సంబంధించిన తుది నిర్ణయం పార్టీ అధిష్టానం చేతుల్లో ఉంటుందని స్పష్టం చేసి, ఉత్కంఠను మరింత పెంచారు. కర్ణాటక ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య స్థానంలో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రానున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా బెంగళూరు పర్యటన ఈ చర్చకు మరింత ఆజ్యం పోసింది. ఈ నేపథ్యంలో, సోమవారం విలేకరులు అడిగిన ప్రశ్నకు ఖర్గే సమాధానమిస్తూ, "అక్టోబర్‌లో కర్ణాటక ముఖ్యమంత్రిని మారుస్తారని అంటున్నారు కదా? అని అడగగా, అది అధిష్టానం పరిధిలోని అంశం. అధిష్టానంలో ఏం జరుగుతుందో ఇక్కడ ఎవరూ చెప్పలేరు. ఈ విషయాన్ని అధిష్టానానికే వదిలేశాం, తదుపరి చర్యలు తీసుకునే అధికారం వారికే ఉంది. ఎవరూ అనవసరంగా సమస్యలు సృష్టించకూడదు" అని ఖర్గే వ్యాఖ్యానించారు.

మరోవైపు, డీకే శివకుమార్ వర్గానికి చెందిన నేతలు నాయకత్వ మార్పుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, "వచ్చే రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం రావొచ్చు" అని అన్నారు. పార్టీ గెలుపు కోసం శివకుమార్ పడిన శ్రమ, ఆయన వ్యూహాలు అందరికీ తెలుసని, సరైన సమయంలో అధిష్టానం ఆయనకు అవకాశం ఇస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ తర్వాత రాష్ట్రంలో రాజకీయపరమైన కీలక మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నారని, దాని గురించే తాను మాట్లాడుతున్నానని ఆయన స్పష్టం చేశారు. ఇదే తరహాలో రాష్ట్ర సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న కూడా ఇటీవల మాట్లాడుతూ, సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు ఉంటాయని సంకేతాలిచ్చారు. 2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కలిసి ప్రభుత్వ ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నారని, తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారని ఎమ్మెల్యే హుస్సేన్ గుర్తుచేశారు.

2023 మే నెలలో కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఘన విజయం సాధించినప్పుడు ముఖ్యమంత్రి పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ఆ సమయంలో, అధిష్టానం ఇరువురి మధ్య రాజీ కుదిర్చి, సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా, శివకుమార్‌ను ఉప ముఖ్యమంత్రిగా నియమించింది. రెండున్నరేళ్ల తర్వాత శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి ఇచ్చేలా వీరి మధ్య 'రొటేషనల్ సీఎం' ఒప్పందం జరిగిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, పార్టీ దీనిని అధికారికంగా ఎప్పుడూ ధృవీకరించలేదు. తాజా పరిణామాలతో ఈ ఒప్పందం అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.

# చంద్రబాబు, జగన్ ఇద్దరూ ప్రధానమంత్రికి దాసోహమయ్యారు




**మొదటి పేజీ తరువాయి** స్పష్టం చేశారు. పార్టీ బలోపేతం కోసం ఈ జూన్ నెలలోనే 26 జిల్లాల్లో సుమారు 2,500 కిలోమీటర్లు పర్యటించానని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలను బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కినా, రాష్ట్రానికి చెందిన ఏ ఒక్క నాయకుడు కూడా కేంద్రాన్ని నిలదీసే పరిస్థితిలో లేరని షర్మిల ఆరోపించారు. "కేంద్రంలో మోదీ అధికారంలో ఉండటానికి చంద్రబాబే కారణం. అయినా కూడా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆయన కేంద్రంపై కనీస ఒత్తిడి తీసుకురావడం లేదు. మరోవైపు, కేంద్రం మెడలు వంచుతామని చెప్పిన జగన్ చివరికి తన మెడనే మోదీ ముందు వంచారు" అని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ ఇప్పటికీ మోదీని ఒక్క మాట అనకుండా, కేవలం చంద్రబాబును విమర్శిస్తూ దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41 మీటర్లకు కుదిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్నా, రాష్ట్రం నుంచి ఒక్క ఎంపీ కూడా దానిపై మాట్లాడకపోవడం దారుణమని షర్మిల మండిపడ్డారు. రాజధాని అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా అప్పులు ఇవ్వడమేంటని ఆమె ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపుతామన్న హామీపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదని గుర్తుచేశారు. విభజన హామీలు ఏవీ అమలు కాకపోయినా, చంద్రబాబు, పవన్ కల్యాణ్ మోదీకి మద్దతు పలకడం విచారకరమన్నారు. తన తండ్రి వైఎస్ రాజశేఖర రెడ్డి మొదటి నుంచి బీజేపీని వ్యతిరేకించారని, కానీ జగన్ మాత్రం మోదీకి గులాంగిరీ చేశారని విమర్శించారు. రాబోయే నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తామని షర్మిల ధీమా వ్యక్తం చేశారు. "రాజకీయాలపై ఆసక్తి ఉండి, భవిష్యత్తులో ఎమ్మెల్యేలు కావాలనుకునే వారు, రాష్ట్రానికి సేవ చేయాలనుకునే వారు కాంగ్రెస్‌లోకి రావాలి. అందరం కలిసి పనిచేద్దాం" అని ఆమె పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, వైఎస్ఆర్ వంటి నేతల త్యాగాలతో నిండిన కాంగ్రెస్ పార్టీతోనే దేశ, రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు.

# తిరుపతిలో ఇద్దరు యువకుల మృతదేహాలు కలకలం

యుడు కండ్రిగ, గోవిందప్ప కండ్రిగ గ్రామనికి చెందిన తిరుణం దిలీప్, పిళ్ళారి వినాయకగా గుర్తించారు. తిరుచానూరులో కార్ స్టార్ట్ చేసి అందులో కూర్చొని మద్యం సేవించారు యువకులు. అతిగా మద్యం తాగడంతో ఇద్దరు యువకులు మత్తులోకి వెళ్లిపోయారు. వీరు మద్యం సేవించే సమయంలో కారును ఆన్‌లోనే ఉంచారు. దీంతో చాలా సేపు కార్‌ను ఆన్‌లోనే ఉంచడంతో అందులోని పెట్రోల్ అయిపోవడంతో కార్ ఇంజన్ ఆగిపోయింది. అయితే మత్తులో ఉండంటంతో ఆ ఇద్దరికీ ఇవేమీ కూడా తెలియని పరిస్థితి. కారు డోర్లు లాక్ అయి ఉండటంతో ఊపిరి ఆడక ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఇద్దరి మృతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే వీరి మృతిపై కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై తిరుచానూరు ఎస్సై సాయినాథ్ చౌదరి దర్యాప్తు చేపట్టారు.

# ఏపీని టెక్ హబ్‌గా తీర్చిదిద్దుతాం




**మొదటి పేజీ తరువాయి** ఎదుగుతుందని తాను ఆనాడే చెప్పానని అన్నారు. అమరావతిని కేవలం పరిపాలనా నగరంగానే కాకుండా, ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాజధాని ప్రాంతానికి ఇప్పటికే అనేక ఐటీ సంస్థలు తరలివస్తున్నాయి. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాం. యువత, నూతన ఆవిష్కరణలతో ముందుకు వచ్చే స్టార్టప్ కంపెనీలను అమరావతికి రావాలని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాం" అని ఆయన వివరించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సాంకేతికతను ఒక ముఖ్యమైన సాధనంగా ఉపయోగించుకుంటామని చంద్రబాబు తెలిపారు.

# పాలిసెట్ కౌన్సెలింగ్‌కు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాలిటెక్నిక్ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పలు పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు పాలిసెట్ కౌన్సెలింగ్ సోమవారం (జూన్ 30) నుంచి ప్రారంభమైంది. నిజానికి పాలీసెట్ కౌన్సెలింగ్ ప్రక్రియ జూన్ 20వ తేదీ నుంచే ప్రారంభంకావల్సి ఉంది. అయితే కళాశాలలకు అనుమతుల జారీలో జాప్యం జరగడంతో ఈ ప్రక్రియను వాయిదా వేశారు. దీంతో మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 20 నుంచి కౌన్సెలింగ్ ప్రారంభం కావాల్సిన కౌన్సెలింగ్ జూన్ 30కి వాయిదా పడింది. ఈ మేరకు సాంకేతి విద్యాశాఖ తెలిపింది. పాలీసెట్ పరీక్ష రాసిన విద్యార్థులు ఈ రోజు నుంచి ఆన్‌లైన్ విధానంలో వెబ్ ఆప్షన్ల నమోదుకు విండో తెరచుకుంది. ఫీజు చెల్లింపుల అనంతరం.. వెబ్ ఆప్షన్ల నమోదు ఇవ్వవల్సి ఉంటుంది. అనంతరం సీట్లు కేటాయించనున్నారు. ఎంట్రెన్స్ పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. జూన్ 30 నుంచి జులై 5 వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చు. జులై 6న వెబ్ ఐచ్ఛికాల మార్పు 9న సీట్లు కేటాయిస్తారు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 10 నుంచి 14 లోపు కళాశాలల్లో చేరాల్చి ఉంటుంది. జులై 10 నుంచి తరగతులు ప్రారంభమవనున్నాయి. జూన్ 30 నుంచి జులై 2, 3న 50,001 నుంచి 90వేలు జులై 90,001 నుంచి చివరి ర్యాంకు వరకు వెబ్ఐచ్ఛి కాల నమోదుకు అవకాశం కల్పించనున్నారు. కాగా ఈ ఏడాది ఏప్రిల్ 30న పాలిసెట్ పరీక్ష నిర్వహించగా.. ఫలితాలను మే 14న విడుదల చేశారు. పాలిసెట్ పరీక్షకు మొత్తం 1,39,840 మంది హాజరుకాగా.. ఇందులో 1,33,358 మంది అర్హత సాధించారు. రిజిస్ట్రేషన్ ప్రాసెస్ కోసం పాలిసెట్ ర్యాంక్ కార్డు, హాల్ టికెట్ నెంబర్, పదో తరగతి మెమో, స్టడీ సర్టిఫికెట్ వివరాలను నమోదు చేయవల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కాలేజీల కోసం వెబ్ ఆప్షన్లను ఎంచుకోవల్సి ఉంటుంది.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**– నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు – ప్రజా ఫిర్యాదుల స్వీకరణకు 17 అర్జీలు**




మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం చేయొద్దని, ఒకవేళ జాప్యం జరుగుతుంటే దానికి కారణాలేంటో సంబంధిత అర్జీదారుడికి స్పష్టంగా వివరించాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటి పరిష్కారానికి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓ జునైద్, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కలుషిత నీటిని అరికట్టి, ఫిల్టర్ చేసిన త్రాగునీటిని ప్రజలకు అందించాలి

మన గళం,కర్నూలు సిటి : కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 43 ,44 వార్డులలో ఉన్న ఇందిరా గాంధీ నగర్, పివి నరసింహారావు నగర్, ఇలూరు నగర్, సీతారాం నగర్ ఎస్ బి ఐ కాలనీ ,ఎల్ఐసి కాలనీ, మొదలగు ప్రాంతాలలో గత రెండు రోజులుగా వంద్రుతో కూడిన కలుషిత నీళ్లు కుళాయిల ద్వారా వస్తున్నాయని సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు పి. నిర్మల .టి .రాముడు సి.గురు శేఖర్. సి. శేషాద్రి, రాముడు.పిఎస్. సుజాత. సావిత్రి, పర్వీన్, భారతి మొదలగు వారితో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్ .రవీంద్రబాబు గారికి కుళాయిల ద్వారా వస్తున్న వంద్రు దుర్వాసనతో కూడిన నీటిని వాటర్ బాటిల్ లో తీసుకుపోయి చూపించి వివరించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకురాలు పి నిర్మల గారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా వంద్రు దుర్వాసనతో కూడిన త్రాగునీరు కుళాయిల ద్వారా వస్తున్నాయని ఈ నీటి కారణంగా ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు కమిషనర్ గారు యుద్ధ ప్రాతిపదిక పైన చర్యలు చేపట్టి కలుషిత నీటిని అరికట్టి ఫిల్టర్ చేసిన త్రాగునీటిని ప్రజలకు అందించాలని విజ్ఞప్తి చేశారు లేదంటే ప్రజలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానం



మన గళం,కర్నూలు సిటి : గ్రేట్‌ఫుల్‌హెడ్ సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు బాలుని సేవా కార్యక్రమాల గుర్తింపుగా పవన్ కుమార్, యోగేష్ ప్రభు ,రాజశేఖర్ లు సత్కరించారు. సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “బాలు చేస్తున్న సేవలు ఎంతో గొప్పవన్నారు. తన సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు



మన గళం,కర్నూలు సిటి : శ్రీ శ్రీ శ్రీగణపతి సచ్చిదానంద స్వామీజీ వారి దివ్య ఆశీస్సులతో కర్నూలు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఆషాఢమాస (గుప్త నవరాత్రులు) వారాహీ నవరాత్రులలో భాగంగా నాల్గవ రోజు ప్రాతఃకాలంలో శ్రీ మహా గౌరీ అమ్మవారికి విశేష అభిషేకం,అర్చనలు జరిగాయి. అనంతరం మండపారాధన, శ్రీదేవి ఖడ్గమాల లలిత సహస్రనామ, లలిత త్రిశతి నామపూర్వక సామూహిక కుంకుమార్చనలు జరిగాయి. తిరిగి సాయంకాలం వారాహీ నవరాత్రుల్లో భాగంగా ప్రదోషకాలార్చన, శ్రీ వారాహీ సహస్రనామం,శ్రీ పాదుకానుష్టాన పూజలు జరిగినవి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# నిషేధిత ప్లాస్టిక్ అమ్మకదారులపై చర్యలు తీసుకోవాలి

**– ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప**

మన గళం,ఎమ్మిగనూరు : ఎమ్మిగనూరు పట్టణ పరిధిలోని దుకాణాలలో విచ్చలవిడిగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను అమ్ముతున్నారని, తక్షణమే అధికారులు తనిఖీలు నిర్వహించి వారిపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప డిమాండ్ చేశారు. సోమవారం నాడు స్థానిక ఎమ్మిగనూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ గారికి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం( పి.వై.ఎల్) డివిజన్ కన్వీనర్ ఎస్.మునెప్ప మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణ పరిధిలోని దుకాణాలలో ఎక్కువగా నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడిగా అమ్ముతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టిక్ రహిత ప్రదేశాలుగా తీర్చిదిద్దాలని కృషి చేస్తుంటే, దానికి భిన్నంగా ఎమ్మిగనూరు పట్టణంలో మాత్రం వ్యాపారస్తులు నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను ఎక్కువగా అమ్మకాలు జరుపుతున్నారని ఆరోపించారు. నిషేధిత ప్లాస్టిక్ కవర్లు,గ్లాసులు, కప్పులు,వస్తువులు వలన పర్యావరణం దెబ్బ తినడంతో పాటు కాలుష్యం పెరిగిపోయి, మనుషులలో కూడా ఆరోగ్య సమస్యలు పెరిగిపోతున్నాయని,నిషేధిత ప్లాస్టిక్ వాడకం వలన జీవప్రాణులు అనారోగ్యాలకు గురి అయ్యే ప్రమాదం ఎక్కువగా ఉందని తెలిపారు. అంతేకాకుండా ప్లాస్టిక్ వ్యర్థాల వలన చెత్తకుప్ప పేరుకుపోయి దుర్వాసన మరియు దోమలు బెడద ఎక్కువగా ఉందని అన్నారు. కావున మున్సిపల్ అధికారులు పట్టణంలో తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ ను సీజ్ చేయాలని, అమ్మకదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ నాయకులు చందు,జాన్సీ, బుజ్జన్న,అనిల్,ప్రభు,అశోక్,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి వరంగా మారిన పీ4

**– ఎంపీ నాగరాజు కృషితో పీ 4 కింద ఉచితంగా విద్యను అందించేందుకు ముందుకు వచ్చిన 21వ ఐఏఎస్ అకాడమీ**

**– ఉచితంగా అందనున్న డిగ్రీ విద్య తో పాటు , సివిల్స్ కోచింగ్, వసతి, భోజన సదుపాయం**

**– అకాడమీ చైర్మన్ ని సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ**

**– ఎంపీ నాగరాజు , అకాడమీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపిన విద్యార్థిని ,ఆమె తల్లితండ్రులు**



మన గళం,కర్నూలు రూరల్ : రాష్ట్రంలోని పేద కుటుంబాలను ఆదుకోవాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు తీసుకోచ్చిన పీ4 కర్నూలు జిల్లాలో ఓ నిరు పేద విద్యార్థినికి వరంగా మారింది.. ఎంపీ నాగరాజు కృషితో పీ4 కింద విద్యార్థినికి ఉన్నత చదువులు ఉచితంగా అందించేందుకు ఓ ప్రయివేట్ కళాశాల ముందుకు వచ్చింది.. ఆదోని మండలం పెద్ద హరివనం గ్రామానికి చెందిన విద్యార్థిని నిర్మలది నిరు పేద కుటుంబం..ఆమె తల్లితండ్రులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు.. నిర్మల 2023లో పదవ తరగతి పరీక్షల్లో 600కు గాను 537 మార్కులు సాధించింది.. అయితే పై చదువులు చదివించడానికి ఆర్థిక స్థోమత లేక తల్లితండ్రులు బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నంచారు.. విషయం తెలుసుకున్న అప్పటి కలెక్టర్ సృజన నిర్మలను చదివించేందుకు కృషి చేసి ఆస్పరి లోని కస్తూరిబా గాంధీ కళాశాల లో ఇంటర్మీడియట్ లో చేర్పించారు.. ఇంటర్ లో 1000 మార్కులకు గాను 966 తెచ్చుకొని ఔరా అనిపించింది.. అయితే నిర్మల ఐపిఎస్ లక్ష్య సాధనే తన జీవితాశాయమని అందుకు తగిన చదువుకు సహకారం అందించాలని సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ ని కలిసి అభ్యర్థించింది..దీంతో ఆయన ఈ విషయాన్ని ఎంపీ నాగరాజు దృష్టి కి తీసుకెళ్లారు..దీని పై స్పందించిన ఎంపీ హైదరాబాద్ లోని 21వ సెంచరీ ఐ.ఏ.ఎస్ అకాడమీ వారితో మాట్లాడి నిర్మలకు పీ 4 కింద ఉచిత విద్యను అందించాలని కోరగా... డిగ్రీ ఉచిత చదువు తో పాటు , సివిల్స్ కోచింగ్ , వసతి, భోజన సదుపాయం ఉచితంగా అందించేందుకు అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ముందుకు వచ్చారు... ఈ మేరకు నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ నాగరాజు చేతుల మీదుగా ఉచిత విద్యకు సంబంధించిన పత్రాన్ని అకాడమీ సభ్యులు విద్యార్థినికి అందజేశారు..అనంతరం ఎంపీ అకాడమీ చైర్మన్ ని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బాబు గారు ప్రారంభించిన పీ 4 కార్యక్రమం క్రింద ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యం తో ఉన్న నిర్మలకు ఉన్నత చదువులకు సహకారం అందిస్తున్నందుకు చాలా సంతోషం గా ఉందన్నారు..పీ 4క్రింద తన సాయశక్తుల మేర అవసరం ఉన్న వారికి సహాయ సహకారాలు అందిస్తున్నాని, ప్రతి ఒక్కరు ముఖ్య మంత్రి ప్రారంభించిన పీ 4లో భాగస్థులై ఆపన్నులకు తమ వంతు సహాయం చేయాలని కోరారు. అనంతరం విద్యార్థిని నిర్మల మాట్లాడుతూ తన ఉన్నత చదువులకు, సహకరిస్తున్న ఎంపీ నాగరాజు, 21 సెంచరీ ఐ.ఏ.యస్ అకాడమీ వారికి, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, సివిల్ సర్వీసెస్ లో ఉత్తీర్ణత సాధిస్తానని తెలిపారు...ఈ కార్యక్రమంలో 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణ ప్రసాద్ ,అకాడమీ డైరెక్టర్లు వరుణ్, వేణు, సెట్కూరు సీఈఓ వేణుగోపాల్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ విద్యార్థిని నిర్మల ఆమె తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడీపై స్పందించని విద్యాశాఖ

**– ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సాయికుమార్ యాదవ్.**




మన గళం,కర్నూలు విద్య : కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజుల దోపిడి చేస్తున్నా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించడంలేదు ఫీజుల దోపిడి అరికట్టకపోతే ఉద్యమాలకు సిద్ధమవుతావని ఎన్ ఎస్ యూ ఐ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాయికుమార్ యాదవ్ విద్యాశాఖను హెచ్చరించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. కర్నూల్ జిల్లా లో ఉన్న కార్పొరేట్, ప్రవేట్, పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ బెల్టు, షూ వంటి వాటి పేర్ల తొ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను నడుపుతున్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రుల రక్తాన్ని జలగల్లగా పిలుస్తున్నారని ఆరోపించారు. విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా, ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారము గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలలోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి అని తెలిపారు. దీనికి సంబంధించి పాఠశాలలు విద్యార్థుల సంఖ్య ఆధారంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి అయితే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాల విక్రయాలలో ప్రవేట్ పాఠశాల యజమాన్యాలు ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాయి అని అన్నారు. ఇంత జరుగుతున కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారులు నోరు మెదపద లేదని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో కనీసం మౌలిక వసతులు కల్పించకుండా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నడుపుతున్నారని వారు అన్నారు. దీంతో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో చదివించాలని కోరిక ఉన్న తల్లితండ్రులు ఫీజులను చూసి భయపడుతున్నారు . ఇప్పటికైనా జిల్లా, విద్యాశాఖ అధికారులు ప్రతి పాఠశాలలను తనిఖీ చేసి, పుస్తకాల పేరుతో వ్యాపారం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నేషనల్ స్టూడెంట్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యూ ఐ)ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా నాయకులు శంకర్,శ్రీకాంత్,ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న 11కె.బి.సర్వీస్ వైర్లను మార్చండి




మన గళం,కర్నూలు సిటి : ప్రమాదకరంగా ఉన్న లెవెన్ కెబీ సర్వీస్ వైర్లను మార్పు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ డిమాండ్ చేశారు. సోమవారం కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్ అధ్యక్షతన ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర,నగేష్ మాట్లాడుతూ కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో ప్రమాదకరంగా లెవెన్ కెబి సర్వీసు వైర్లు ఉన్నాయని అన్నారు. మిద్దెల పైన మనిషి నిలబడితే తగిలెంత కింద వైర్లు ఉన్నాయని ఎప్పుడైనా ప్రజలకు హాని కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అనేక సంవత్సరాల క్రితం ప్రజల వ్యతిరేకతతో సర్వీస్ వైర్లు ఏర్పాటు చేశారని తెలియజేశారు. ఆరోజు మొత్తం మట్టి మిద్దెలు ఉన్న కారణంగా సమస్య కనిపించలేదని.మట్టి మిద్దెలు ఆర్చి మిద్దెలు గా మారినప్పటి నుంచి ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు తెలియజేశారు.బాధిత ప్రజలందరూ పేద మధ్యతరగతి వారిని ఉండడానికి కాసింత స్థలం తప్ప ఎలాంటి ఆధారం లేనటువంటి ప్రజలని తెలియచేశారు. కుటుంబాలు పెరిగాయని కొడుకులకు కూతుర్లకు పెళ్లిళ్లు చేశాము ఉండే ఇల్లు సరిపోవటం లేదు పైన ఒక రూమ్ కడదామంటే కూడా అవకాశం లేదని గ్రామ ప్రజలు బాధపడుతున్నారని తెలియజేశారు. శుభకార్యాలు జరిగినప్పుడు ఇంటి ముందు స్థలం లేక పైన ఏర్పాట్లు చేసుకోవడానికి ఎలాంటి అవకాశం లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నామని తెలియజేశారు. వర్షాకాలం ప్రారంభమైతే ఇళ్లకు ఆనుకుని ఉన్న తీగలు ఇల్లంతా షాకు వస్తుందని తెలియజేశారు. ఇంటి నిర్మాణాలు చేపట్టలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై అనేకసార్లు అధికారులకు తెలియజేసినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. అందుకోసమే ఈ రోజు గ్రామ ప్రజలతో కలిసి ఆందోళన చేశామని ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం ప్రజా పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ నవ్య గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హుస్సేనయ్య డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ బాషా నాయకులు హరి కిషన్ రెడ్డి విశ్వనాథ్ రఘువరన్ గోవర్ధన్ గ్రామ ప్రజలు ఇబ్రహీం వెంకటేశ్వర్లు షాలుబాషా శ్రీరాములు దామోదర్ మద్దిలేటి పెద్ద నాగన్న వలి భాష ,తదితరులు పాల్గొన్నారు.

# పదవి వీరమణ పొందిన 9 మంది పోలీసులను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

మన గళం,కర్నూలు క్రైం : సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు తెలిపారు. ఈ సంధర్భంగా సోమవారం పదవి వీరమణ పొందిన

1)డిపిఓ సూపరింటెండ్ – ఎస్ . బాగ్య లక్ష్మీ
2)పత్తి కొండ ఎస్సై – ఎస్.టి. జమీర్
3)ఆదోని పిసిఆర్ ఎస్సై – బి. శ్రీరాములు
4)డిటిసి కర్నూలు ఎస్సై – సి. వెంకట రమణ
5)ఎఆర్ ఎస్సై – బి. శ్రీనివాసులు
6)ఎఆర్ ఎస్సై – ఎమ్. బందే నవాజ్
7)కర్నూలు పిసిఆర్ ఎఎస్సై – పి.ఆర్ . సులోచన రాణి
8)ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ వి. గోవిందరాజులు
9)ఎఆర్ హెడ్ కానిస్టేబుల్ డి. హుస్సేనయ్య లను జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లా ఎస్పీ గారు శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.




కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ గారిని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణ మోహన్, ఏ ఆర్ డిఎస్పీ భాస్కర్ రావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ లు కేశవ రెడ్డి, తేజ మూర్తి, ఆర్ ఐ లు జావేద్ , నారాయణ, సోమశేఖర్ నాయక్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

# నగరం లో రైతాంగ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విగ్ర ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని వినతి

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ ముందు ప్రజా వేదికలో ఏపీ రజక వృత్తిదారుల సంఘం సి జిల్లా కార్యదర్శి సి గురు శేఖర్ కర్నూల్ న్యూ సిటీ అధ్యక్ష కార్యదర్శులు సి.శేషాద్రి.సి. రాముడు ఓల్డ్ సిటీ కార్యదర్శి సి.జయమ్మ గార్లు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గురుశేఖర్ మాట్లాడుతూకర్నూల్ జిల్లాలో 40000 మంది రజకులు జీవనం కొనసాగిస్తున్నారు రైతాంగ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ గారి విగ్రహం ఏర్పాటు కొరకు స్థలాన్ని కేటాయించాలని మీకు ఏపీ రజక వృత్తిదారుల సంఘం తరపున విజ్ఞప్తి చేస్తున్నాము నిజాం నవాబులకు వ్యతిరేకంగా దున్నేవాడికే భూమి కావాలని రజక సామాజిక వర్గంలో పుట్టి బానిసత్వానికి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన వీరనారి ఎంతోమంది భూమిలేని వారికి భూమి హక్కు పొందేలా పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ



కావున చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేసుకోవడం కొరకు స్థలాన్ని కేటాయించాలని తెలియజేస్తున్నాము మరియు హంద్రీ నదిలో కేఈ మాదన్న నగర్ పక్కన ఉన్న హంద్రీ నదిలో పార్కుకు ఐలమ్మ పేరు పెట్టాలని మరియు కర్నూలు నగరంలో రిపేర్ లో ఉండే దోబిగాట్లకు నిధులు కేటాయించాలని షరీఫ్ నగర్ ముజఫర్ నగర్ లో నూతన దోబీ ఘాట్లు నిర్మించాలని కోరడమైనది కమిషనర్ గారు స్పందించి సమస్యలను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది.

# అమీర్ హైదర్ ఖాన్ నగర్ లో సిసి రోడ్లు వేయాలి

**– సీపీఎం నేతల డిమాండ్**

మన గళం,కర్నూలు సిటి : కర్నూల్, అమీర్ హైదర్ ఖాన్ నగర్ (48వవార్డు)లో సీసీ రోడ్లు వేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి సిపిఎం పార్టీ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, మహబూబ్ బాషా, బి లక్ష్మీదేవి, షానాజ్ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు స్పందిస్తూ మూడు నెలల క్రితం మీకు మాటిచ్చాను కోటి 50 లక్షల రూపాయలు మంజూరు చేసామని అయితే టెక్నికల్ అనుమతులు రావాల్సి ఉంది వచ్చిన వెంటనే సిసి రోడ్డు పనులు వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. మీ కాలనీకి చెత్త సేకరించే బండ్లను రెగ్యులర్గా పంపుతున్నామని అదేవిధంగా మురికి కాలువలు శు భ్రం చేయడానికి సిబ్బందిని వారంలో రెండుసార్లు పంపుతున్నా మని కమిషనర్ గారు చెప్పడంతో సిపిఎం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అమీర్ హైదర్ ఖాన్ నగర్ సమస్యలు పరిష్కరించడంలో గతంలో ఏ కమిషనర్ చేయని కృషిని రవీంద్ర బాబు గారు చేసి చూపించారని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆయనకు మరోసారి ధన్యవాదాలు సిపిఎం నాయకులు తెలియజేశారు.

# కమిషనర్ గారిని కలిసిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి

మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : మన గళం,కల్లూరు అర్బన్ : 19వ వార్డు గణేష్ నగర్ లోని పులే అంబేద్కర్ నగర్ కాలనీలో గత 24 సంవత్సరాల నుంచి నివాసముంటున్న పేద ప్రజలను కర్నూలు మున్సిపాలిటీ అధికారులు, గవర్నమెంట్ అధికారులు వారిని ఖాళీ చేయించాలి అని అక్కడ నివసిస్తున్న 300 మంది స్థానిక ప్రజలకు తాగడానికి నీళ్ల రాకుండా.. మంచినీటి బోర్లను తీసి వేయించి, అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ని కలిసి వారికి అన్ని సదుపాయాలు మరొకచోట కల్పించిన తర్వాతనే. తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. వారికి మంచినీరు మిగతా సదుపాయాలు కల్పించాలని. కమిషనర్ గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 19వ వార్డు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.



# మిగిలి పోయిన పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు రోడ్డుపై బేటాయించిన రైతులు

**– స్తంభించిన రాకపోకలు**
**– తక్షణమే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి**
**– ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి**

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : రైతుల నుండి నేరుగా ప్రభుత్వమే పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి మిగిలిపోయిన పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి కలెక్టర్ గారు బయటికి రాకపోవడంతో ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని రైతులు రోడ్డుపై కేటాయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒకవైపు ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఇప్పటికే రైతుల నుండి పొగాకు కొనుగోలు చేశామని 2500 కోట్లు ఖర్చు చేశామని తెలుపుతున్నారు. కర్నూలు జిల్లాలోన ఒక్క రైతు దగ్గర కూడా ఒక్క ఆకు కూడా కొనలేదని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కంపెనీలను నమ్మి కంపెనీతో అగ్రిమెంట్ చేసుకొని పొగాకు సాగు చేసినా రైతులు తీరా పంట చేతికి వచ్చాక కంపెనీలు కొద్ది మొత్తాన్ని మాత్రమే కొని మిగతాది మొత్తం కొనుగోలు చేయకుండా మోసం చేయడంతో లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయారని మళ్లీ నారపోసుకునే సమయం అయినా ప్రభుత్వం కొనుగోలు చేస్తామని పేపర్ ప్రకటనలు టీవీలో న్యూస్ చెప్పడం తప్ప వాస్తవంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలును ప్రారంభించలేదని ఆరోపించారు. తక్షణమే రైతుల వద్ద మిగిలిపోయిన పొగాకు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతుల నుండి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులతో అగ్రిమెంట్లు చేసుకుని తీరా పంట చేతికొచ్చాక మాట మార్చి కొనుగోలు చేయకుండా మోసం చేసిన పొగాకు కంపెనీలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గంటలు తరబడి నిరసన తెలిపినా అధికారులు




స్పందించకపోవడంతో రోడ్డుపైకి వచ్చారు అని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ఉన్న రద్దీరోడ్డు సమించిపోయింది ఇప్పటికైనా సరే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతుల నుండి పొగాకును కొనుగోలు చేయాలని లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రజా పరిష్కార వేదికలో వినతి పత్రాన్ని రైతులతో కలిసి ఏపీ రైతు సంఘం అందజేసింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోటకొండ సూరి సంజన్న, , జిల్లా ఉపాధ్యక్షులు బొల్లవరం ఏ కృష్ణ జిల్లా నాయకులు గొందిపర్లి ఆంజనేయు నాయకులు రైతు సంఘం ఓర్వకల్లు మండల కార్యదర్శి చంద్రబాబు నాయుడు చాంద్ బాషా రైతు సంఘం నాయకులు కేతవరం వెంకటేశ్వర్లు, శ్రీధర్, హుస్సేనయ్య అల్లిపిర మద్దిలేటి షాజహాన్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, మండల కార్యదర్శి ప్రకాష్ బాధిత రైతులు గార్గేయపురం రామచంద్రారెడ్డి ఆంజనేయులు దేవ మాడ రామచంద్రుడు నన్నూరు మల్లేష్ లక్ష్మీపురం వెంకటసుబ్బయ్య, గోవిందు పుసులూరు పురుషోత్తమ రెడ్డి ,పడిదెంపాపాడు సీను ,పాల్గొన్నారు.

# డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి




మన గళం,కర్నూలు కలెక్టరేట్ : డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు..కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు..ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వ ఎక్కడంటే అక్కడ ఉండడంతో వివిధ రకాల దోమలు పెరుగుతాయని, వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో దోమలు గుడ్లు పెట్టకుండా ఉంటాయన్నారు.. పారిశుధ్యం, ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ పనులు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. రోడ్లు మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పరామర్శ

మన గళం, కల్లూరు అర్బన్ : 28వ వార్డు లక్ష్మీపురం గ్రామంలో వైఎస్ఆర్సీపీ నాయకులు ఆకేపోగు సుదర్శనం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.. చనిపోయిన సమయంలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అందుబాటులో లేనందున లక్ష్మీపురం గ్రామానికి వెళ్లి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కల్లూరు అర్బన్ : 33వ వార్డు లో వైఎస్ఆర్సీపీ నాయకులు కల్లూరు జగదీశ్వర్ప కుమారుడు రాఘవేంద్ర (రఘు) గుండెపోటుతో మరణించారు విషయం తెలుసుకున్న కాటసాని రాంభూపాల్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో 28వ, 33వ వార్డు కార్పొరేటర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘరానా....మోసం






**– కర్నూలు నగరంలోని ముత్తూత్ ఫైనాన్స్ కార్యాలయంలో వెలుగు చూసిన..సంచలన నిజాలు**
**– తక్కువ ధరకు వస్తుందంటూ రూ.8.79 లక్షలను తీసుకుని, కొనుగోలుదారుడికి నకిలీ బంగారం అంటకట్టిన సంస్థ ఉద్యోగులు**
**– మోసపోయిన తనకు న్యాయం చేయాలంటూ ఫోర్త్ టౌన్ పోలీసులను ఆశ్రయించిన...బాధితులు రాజేష్‌బీ అతని తండ్రి నాగరాజు**
**– ఫిర్యాదీదారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తామన్న...సి.ఐ.విక్రం సంహ**

(మన గళం,కర్నూలు (క్రైం) : కర్నూలు నగరంలో ఓ..ఘరానా మోసం తాజాగా వెలుగు చూసింది. బాధితులిచ్చిన సమాచారం మేరకు నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక కొత్తబస్టాండ్ పరిధిలో ఉండే ముత్తూత్ ఫైనాన్స్ కార్యాలయ ఉద్యోగులు తమకు పరిచయస్తులైన బంగారు వర్తకులు రాజేష్, అతడి తండ్రిని సంప్రదించారు. తాకట్టులో ఉన్న బంగారం అతి తక్కువ ధరకే వస్తుందని, కొనుగోలు చేయాలని సూచించారు. దీంతో బాధితులు రూ.8.79 లక్షల నగదును చెల్లించి, ఆ బంగారాన్ని తీసుకువెళ్లారు. అయితే అనుమానం కొద్ది ఆ బంగారు నగల క్వాలిటిని పరిశీలించగా అది నకిలీ బంగారమని బయట పడింది. దీంతో సదరు ముత్తూత్ ఫైనాన్స్ కార్యాలయాన్ని సంప్రదించారు. అయితే..ఒకసారి తమ వద్ద నుంచి తీసుకున్నాక తమకేమీ సంబంధం లేదని, మీ దిక్కున్న చోట చెప్పుకోండని ఉద్యోగులు సమాధానమిచ్చారు. ఈ నేపథ్యంలో బాధితులు నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్ ను సంప్రదించారు. తమను మోసం చేసిన ముత్తూత్ ఫైనాన్స్ ఉద్యోగులపై ఎంక్వైరీ చేసి, తమ డబ్బు తమకు చెల్లించాలని వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో విచారణ జరిపి, బాధ్యులపై కేసు నమోదు చేస్తామని నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సి.ఐ.విక్రం సంహ మీడియాకు చెప్పారు. కాగా, ఇదే విషయమై వివరణ ఇవ్వాలని ముత్తూత్ ఫైనాన్స్ ఉద్యోగులను కోరగా, వారు వివరణిచ్చేందుకు నిరాకరించడం గమనార్హం.

# మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్



మనగళం, నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గారి ఆదేశాలమేరకు నంద్యాల ఏఎస్పీ మంద.జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నంద్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో ఆదివారం నంద్యాల పట్టణంలో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస్ సెంటర్, సంజీవనగర్ గేట్ ,కోవెలకుంట్ల జంక్షన్, వై జంక్షన్, మున్సిపల్ ఆఫీస్, పద్మావతి నగర్ ,సిటీ బస్టాండ్, ఆత్మకూరు బస్టాండ్ గాంధీ చౌక్, బైర్మల్ వీధి మొదలగు ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది ఈ స్పెషల్ డ్రైవ్ లో 15 మంది మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడగా వారి ఒక్కొక్కరికి 5000/- చొప్పున 75,000/- జరిమాన విదించడం జరిగింది, రోడ్డు ప్రమాదాల నివారించుటకు మరియు తల్లిదండ్రులు, యువతలో చట్టపరమైన అవగాహన కల్పించడం కొరకు ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలను కాపాడుకోవాలని నంద్యాల పట్టణ కేంద్రంలో ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోటార్ వాహన చట్టం నిబంధనలు గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయబడుతుందని,లైసెన్స్ లేకుండా వాహనం నడపడం చట్టరీత్యా నేరం, వాహనం నడిపిన మైనర్‌కు మరియు వాహనం ఇచ్చిన యజమాని లేదా అతని సంరక్షకుడిపై 5,000 వరకు జరిమానాతో పాటు 3 సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుంది. మైనర్లు అత్యుత్సాహంతో అతివేగంగా వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలకు గుర్కె బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవడంతోపాటు, ప్రాణాలు కోల్పోతున్నారు. కావునప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తల్లిదండ్రులకు మరియు మైనర్లకు తెలియజేయడం జరిగింది. తల్లితండ్రులు తమ పిల్లలకు ట్రాఫిక్ రూల్స్ గురించి అవగాహన కల్పించడంతోపాటు మైనర్ డ్రైవింగ్ ను ఎట్టి పరిస్థితులలో ప్రోత్సహించరాదని ఏదైనా అనుకోని విధంగా ప్రమాదం జరిగితే కుటుంబాలలో తీరని నష్టం ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు.

# క్వాంటమ్ వ్యాలీకి స్వాగతం



మనగళం, నంద్యాల :క్వాంటమ్ వ్యాలీకి స్వాగతం పలుకుతున్నామని, ఆంధ్రప్రదేశ్‌లో నూతన శకం ప్రారంభమైనదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రానున్న ఏడాది జనవరి ఒకటిన భారతదేశపు మొట్టమొదటి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో కార్యకలాపాలను ప్రారంభిస్తుందని, ఇది ఆంధ్రప్రదేశ్‌లో క్వాంటం వ్యాలీ ఆఫ్ ఇండియా చారిత్రాత్మక ప్రారంభాన్ని సూచిస్తుందని ఆమె అన్నారు. దశాబ్దాలుగా కలలు కనే, ఖచ్చితత్వంతో లక్ష్యాలను సాధించే నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, అవిశ్రాంత నిబద్ధత వల్లనే ఈ దార్శనిక ముందడుగు సాధ్యమవుతుందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ కేవలం మౌలిక సదుపాయాలను నిర్మించడమే కాదనీ, భవిష్యత్తును కూడా నిర్మిస్తోందని, ఆవిష్కరణల యుగానికి స్వాగతం పలుకుతున్నామని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఎంఈఓ-2 తైమూరు భాషకు ఘన సన్మానం






మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలో ఎంఈఓ-2 తైమూరు భాషకు జి.వి.ఆర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ నందు హెడ్మాస్టర్ గా పనిచేస్తూ పదవి విరమణ పొందారు స్థానిక హై స్కూల్ ప్రాంగణం నందు తైమూరు భాషకి సోమవారం ఘనంగా సన్మానించారు ఇందులో భాగంగా ఉద్యోగి తైమూర్ భాష దంపతులకు డీఈవో సమూల్ పాల్ పుష్పవిచ్చారుతో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ ఉద్యోగి భాషకి తన పదవి కాలంలో చేసిన సేవలు చిరకాలం గుర్తుంటాయి అని ఈ సందర్భంగా వారు తెలియజేశారు పదవి విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా వారి కుటుంబంతో జీవనం సాగించాలని అభిలాషించారు ఉద్యోగ నిర్వహణలో చేసిన సేవలకు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జి.వి.ఆర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు మరియు శిష్య బృందము మరియు స్థానిక నాయకులు హై స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ దేశాయ్ డిమాండ్**




మన గళం,కర్నూలు పాతబస్తీ : ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు ) ఓల్డ్ సిటీ కమిటీ 3వ నగర మహాసభ సుర్జీత్ భవన్ నందు భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులు అబ్దుల్ దేశాయ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక శాఖ నుండి ఏఎల్ఓ లు హేమద్రి గారు,షామీర్ గారు పాల్గొని మాట్లాడుతూ ప్రతి కార్మికుడు శ్రామిక కార్డు కలిగి ఉండాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డును సంక్షేమ పథకాలను ప్రభుత్వం త్వరలో అమలు చేసే ప్రయత్నం జరుగుతుందని, పెండింగ్ క్లైమ్ లన్ని త్వరగా పూర్తిచేస్తామని చెప్పడం జరిగింది, ఆతరువాత సిఐటియు జెండాను ఆవిష్కరించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ గారు నగర ఉపాధ్యక్షులు రాజశేఖర్ గారు,సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కాజా పాషా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమబోర్డు కోసం కలిసికట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు, భవన నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు కోసం చాలా కాలం నుండి పోరాటం చేస్తే 1960లో కేంద్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేస్తే మనకు కేంద్రం రాష్ట్రంలో వామపక్ష పార్టీల సహకారంతో ఏర్పడిన యూపీఏ వన్ గవర్నమెంట్ ఉన్నందున మన రాష్ట్రంలో 2005వ సంవత్సరంలో అమలు చేయడం జరిగింది, ఆ తర్వాత అధికారాన్ని చేపట్టిన ప్రభుత్వాలు వారి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటూ సంక్షేమ బోర్డును ఖాళీ చేశారని కార్మికులను మోసం చేశారని విమర్శించారు, అధికారం కోసం ప్రజా సంకల్ప యాత్ర పేరుమీద పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి కార్మికులకు న్యాయం చేస్తానని వారి హక్కులు కాపాడతానని నమ్మబలికి అధికారం చేపట్టిన తర్వాత ఇసుకలో బ్యాన్ చేసి కార్మికుల కడుపు కొట్టారని ఉపాధి కోల్పోయిన కార్మికులు కుటుంబాలను పోషించుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని గుర్తు చేశారు, అవినీతి చేసిన వారు ఎవరు జైలుకి వెళ్ళలేదు గాని నమ్మి ఓట్లు వేసిన భవన నిర్మాణ కార్మికులు మాత్రం కుటుంబాలతో రోడ్డున పడ్డారని తెలిపారు, జీవో నెంబర్ 17 తెచ్చి కార్మికులను మోసం చేయడమే కాకుండా 1214 సర్కులర్ ని తెచ్చి సంక్షేమ బోర్డులో ని ఉన్న కార్మికుల కష్టార్జితాన్ని దోచుకున్నారని కార్మిక హక్కులను కాలరాస్తూ కరోనా టైంలో కూడా కార్మికులపై కరుణ చూపకుండా మోసం చేశారని బాధ వ్యక్తం చేశారు,జగన్ గవర్నమెంట్ మోసం చేసినందని సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తానని నమ్మించి ఓట్లు వేయించుకున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకుని సంబరాలు జరుపుకున్నారు కానీ సంక్షేమ బోర్డును పునరు ద్ధరించలేదని తెలిపారు, చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టినప్పటి నుండి కార్మికుల పక్షాన కాకుండా పెట్టుబడిదారులే నిజమైన ఉత్పత్తి దారులని కార్పొరేట్ ల పెట్టుబడిదారుల జీతగాడి లాగా వారి కోసం ఉద్యోగంలో ఉన్నారని అందుకనే గతంలో కూడా యూజ్ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని, ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే చిలక పలుకులు పలుకు తున్నారని విమర్శించారు, మహిళా కార్మికులను కోటీశ్వరులను చేస్తానని పి4 పద్ధతిని అందుకే అమలు చేస్తానని కార్పొరేట్ లకు పారిశ్రామికవేత్తలకు లాభాలు వచ్చే రకంగా విధానాలను అమలు చేస్తూ కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను అమలు చేయాలని చూస్తున్న మతోన్మాద కార్పొరేట్ బిజెపి ప్రభుత్వం కనుసన్నల్లో పరిపాలన చేయడం బాధాకర మన్నారు,అందుకే భవన నిర్మాణ కార్మికులు ఇట్లాంటి మోసపూరితమైన ప్రభుత్వాల అబద్ధపు మాటలు నమ్మకుండా ఐక్యమత్యంతో చైతన్య పూర్వకంగా సంక్షేమ బోర్డు పునరుద్ధరణ కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు, అందుకనే కూటమి ప్రభుత్వము గతం నుండి వాడుకున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను జమ చేసి భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు జరిగిన మరణానికి 10 లక్షల రూపాయలు,సహజ మరణానికి ఐదు లక్షల రూపాయలు, పెళ్లికి రెండు లక్షల రూపాయలు, కాన్పులకు లక్ష రూపాయలు, ఈఎస్ఐ హాస్పిటల్ ద్వారా వైద్యాన్ని అందిస్తూ, 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి భవన నిర్మాణ కార్మికునికి పదివేల రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేయాలని వారికి పిలుపునిచ్చారు, ఆ తర్వాత నూతన కమిటీ భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులుగా సి.నాగరాజు,నగర ప్రధాన కార్యదర్శిగా కాజా పాషా,నగర ఆఫీస్ బెరర్స్ గా అబ్దుల్ దేశాయ్,మాబుసా,షేక్షావలి,ఇమాం, మూస,లక్ష్మన్న, ఇర్ఫాన్,సామేలు, షేకమాద్ ఖలీల్, గౌస్, ముత్తు,కాలే, కమిటీల అధ్యక్ష కార్యదర్శులు నగర కమిటీ సభ్యులుగా ఎన్నిక కావడం జరిగింది, ఈ కార్యక్రమంలో సిఐటి నగర్ ఆఫీస్ బేరర్స్ మైమూద్, రామకృష్ణ మరియు 220 మంది భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# గట్టయ్య నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని 3,4,5 తరగతులు తరలించ రాదు

**- కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన సిఐటియు నేతలు,పేరెంట్స్ కమిటీ**



మన గళం,కల్లూరు : మండలం శరీన్ నగర్ లోని గట్టయ్య నగర్ ప్రాథమిక పాఠశాల మూడు నాలుగు ఐదు తరగతులను అక్కడే కొనసాగించాలని సిఐటియు మరియు పేరెంట్స్ కమిటీ కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య గారికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నగర ఉపాధ్యక్షులు కె సుధాకరప్ప జి ఏసు పేరెంట్స్ కమిటీ వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ గట్టయ్య నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గత 20 30 సంవత్సరాల నుంచి ఒకటి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు చదువుతూ పాఠశాల కొనసాగుతుందని తెలిపారు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మరియు ఎంఈఓ గారు కలిసి పాఠశాలలో విద్యార్థులు తక్కువగా ఉన్నారనే నెపంతో మూడు నాలుగు ఐదు తరగతుల విద్యార్థులను ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న కస్తూరి నగర్ ప్రాథమిక పాఠశాలకు వెళ్లాలని ఆదేశాలు ఇవ్వడం వల్ల ఇన్ని సంవత్సరాలుగా కొనసాగు పాఠశాల విద్యార్థులను సుదూర ప్రాంతాలకు తరలించడం అన్యాయమని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన జీవోలను రద్దుచేసి కొత్తగా ఎలిమెంటరీ స్కూల్లో ఒకటి నుంచి 5వ తరగతి వరకు కొనసాగాలని చెప్పిన దానికి విరుద్ధంగా ఈ పాఠశాల విద్యార్థులను తరలించడం చట్టానికి విరుద్ధమని అన్యాయమని వారు తెలిపారు దూరంగా ఉన్న కస్తూరి నగర్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు వెళ్లాలంటే సందులు గొందులు తిరిగి దూరంగా వెళ్లలేక తల్లిదండ్రులు పిల్లల చదువులను మధ్యలో మానిపించే పరిస్థితి కి అధికారులు కారణమవుతారని వారు తెలిపారు గత 20 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న గట్టయ్య నగర్ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులను తిరిగి ఇదే పాఠశాలలో కొనసాగాయించే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు మా పాఠశాల మాకు ఉండాలి మేము ఇక్కడే చదువుతాము దూరంగా ఉన్న స్కూలుకు వెళ్లము అంటూ ప్రాదేయపడ్డారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గారు స్పందిస్తూ రెండు మూడు రోజులలో ఎంక్వయిరీ చేసి 3,4,5 తరగతులు అక్కడ కొనసాగే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు పిల్లల తల్లిదండ్రులు వెంకటలక్ష్మి లాల్ బి మహేశ్వరి లక్ష్మి గౌరమ్మ భారతి తదితరులు హాజరయ్యారు.

# శ్రీశైల దేవస్థానం, లోకకల్యాణార్థం పంచమఠాలలో పూజాదికాలు



మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (30.06.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్దరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, ఉపప్రధానార్చకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలి



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు... అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు... పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు చూడాలన్నారు. సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఆదోని సబ్ కలెక్టర్ వద్ద 8, కర్నూలు ఆర్డీఓ వద్ద 3, పత్తికొండ ఆర్డీఓ వద్ద 3, కలెక్టరేట్ ఏవో వద్ద 3, సర్వే ఏడి, కార్మిక శాఖ, ఐసిడిఎస్ పిడి ల వద్ద ఒక్కొక్క దరఖాస్తు చొప్పున పెండింగ్ లో ఉన్న వాటిని బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం



మనగళం శ్రీశైలం : శనివారం రోజు 28.06.2025 నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,00,116/- 2. ఎస్. సందీప్, ఏలూరు వారు విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని శ్రీశైల దేవస్థానం పర్యవేక్షకులు యం. రవికుమార్కు అందజేయడం జరిగింది. అనంతరం దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## శ్రీశైల దేవస్థానంలో మొక్కలునాటే కార్యక్రమము



మనగళం శ్రీశైలం : పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల మొక్కలను నాటబడుతున్నాయి. ఈ వర్షాకాలం ముగిసేలోగా కనీసం 3000 మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ముఖ్యంగా దేవతా వృక్షాలు, నీడనిచ్చేమొక్కలు, పూలచెట్లు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగింది. మొత్తం మొక్కలలో 30% మేర దేవతావృక్షాలు నాటడం జరుగుతుంది. ఈ దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటబడుతాయి. అదేవిధంగా పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైన చోట్ల నీడనిచ్చే చెట్లు నాటబడుతున్నాయి. వలయరహదారికిరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటడం జరుగుతోంది. ఈ మొక్కలు నాటే కార్యక్రమములో భాగంగా పంచమఠాల చుట్టూ దేవతా మొక్కలు నాటబడుతున్నాయి. కాగా ఈ రోజు (30.06.2025) విభూతిమఠం ప్రాంగణములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఉసిరి, జమ్మి, పొగడ, కదంబం, తెల్లమద్ది మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ళు పోస్తుండాలన్నారు. పంచమఠాల వద్ద మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు దేవతామొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అర్చకులు, ఉద్యానవన అధికారులు జి. ఈశ్వరరెడ్డి, యస్. లోకేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలంలో అన్నప్రసాద వితరణకు విరాళం



మనగళం శ్రీశైలం : రాంభికా మల్లికార్జునస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్ర సాద వితరణకు దాతలు రూ.1.01.116 విరాళంగా అందజేశారు. విజ యవాడకు చెందిన యుద్దనపూడి మాధురీజ్యోత్స్న అన్నప్రసాద వితర ణకు రూ.1,01,116ల విరాళాన్ని ఆలయ పర్యవేక్షకురాలు దేవికకు అంద జేశారు. దాతకు రశీదు. ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు.


# జిల్లాలో జూలై 1 నుండి సెప్టెంబరు 30 వరకు గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం పటిష్టంగా నిర్వహించాలి

- కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన అవసరం
- 2014లో తెరిచిన జనధన్ ఖాతాల రీ-కెవైసి తప్పనిసరి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా




మన గళం,నంద్యాల కలెక్టరేట్ : జులై 1వ తేది నుండి సెప్టెంబరు 30వ తేది వరకు గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించి కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం గ్రామస్థాయి జన సురక్ష, కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం ద్వారా జులై 1వ తేది నుండి సెప్టెంబరు 30వ తేది వరకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనలపై పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని డిఆర్డిఏ, డిఎల్డిఓ, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన క్రింద వయోపరిమితి 18 నుండి 70 సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.20/-చెల్లించాలన్నారు. ఇందుకు ప్రమాద బీమాగా రెండు లక్షలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన క్రింద 18 నుండి 50 సంవత్సరాల లోపు వారు వార్షిక ప్రీమియం రూ.436 చెల్లిస్తే వారికి కూడా రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. అలాగే అటల్ పెన్షన్ యోజన లో భాగంగా నెల నెల కొంత సొమ్మును బ్యాంకు ఖాతాలో జమ చేసుకున్న ఎడల 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ రూపంలో ఖాతాదారునికి అందజేయడం జరుగుతుందన్నారు.. 2014 సం.లో బ్యాంకులలో తెరిచిన జనధన్ ఖాతాలకు సంబంధించి 2026 జూన్ 30తేదిలోగా రీ-కెవైసి చేయించుకునేలా ఖాతాదారులకు అవగాహన కల్పించాలన్నారు. అందుకు ఆధార్ కార్డు, ప్రస్తుత ఫోటో అందజేయాలన్నారు. అదే విధంగా డిజిటల్ లావాదేవీల పైన కూడా ఖాతాదారులకు సరైన అవగాహన కల్పించాలని ఎల్డీఎంను కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా డిజిటల్ ఆర్థిక లావాదేవీలపై కూడా గ్రామీణ ప్రజలకు కూడా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని మున్సిపల్ కమీషనర్, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడిన యోధులను స్మరించుకునేందుకే రాజ్యాంగ హత్య దినం




- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి


మన గళం,నంద్యాల కలెక్టరేట్ : ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడిన యోధులను స్మరించుకునేందుకే రాజ్యాంగ హత్య దినం జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ జి.రాజకుమారి అధ్యక్షతన.. స్వతంత్ర భారత చరిత్రలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా.. రాజ్యాంగ హత్య దినం (సంవిధాన్ హత్య దివస్) 2025 పై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 1975 జూన్ 25 న ఎమర్జెన్సీ విధించిన సమయంలో బాధిత కుటుంబ సభ్యుడు నంద్యాలకు చెందిన సత్యనారాయణ మాట్లాడుతూ... ఎమర్జెన్సీ సమయంలో ప్రజల ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని వాటికి ప్రత్యక్ష సాక్షులు తమ కుటుంబమేనని పేర్కొన్నారు. మాట్లాడే స్వేచ్ఛను కోల్పోవడమే కాకుండా అనేక ఆంక్షలతో తన కుటుంబ పెద్దలు పలు ఇబ్బందులకు గురి అయ్యారని వాటన్నిటిని ఎదుర్కొని దేశసేవ చేయగలిగారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా 1975 జూన్ 25న ఎమర్జెన్సీ విధించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం ఆ రోజును రాజ్యాంగ హత్యాదినంగా ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించి 2025 జూన్ 25 నాటికి 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా రాజ్యాంగము మరియు దాని విలువలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు 2026 జూన్ 25 వరకు సంవత్సరకాలం జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా కూడా రాజ్యాంగ హత్య దివస్ ను జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం రాజ్యాంగ విలువలను ప్రజలకు తెలియజేసేందుకు మరియు విలువలను కాపాడుకోవడంలో ప్రజలందరూ వారికి ఇచ్చిన పాత్ర పోషించాలన్నారు. సంవిధాన్ హత్య దివస్ మనకు చరిత్రను గుర్తు చేయడమే కాకుండా భవిష్యత్ తరాలకు ఇది ఒక బోధనగా నిలుస్తుంది అన్నారు. అంతేకాక ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన బాధ్యతను కూడా గుర్తు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆనాటి ఎమర్జెన్సీకి దారి తీసిన సంఘటనలు, అనంతర పరిస్థితులను కలెక్టర్ కళ్లకు కట్టినట్టుగా వివరించారు. దేశంలో ఎమర్జెన్సీ కాలంనాటి చరిత్రపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జేసి సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, జిల్లా పర్యాటకశాఖ అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మమ్మకు దారి తెలియకపోవడంతో కాపాడిన శ్రీశైలం పోలీసులు



మనగళం శ్రీశైలం : శ్రీశైలం జూన్ 28 (స్వాతికిరణం)నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం మరియు గ్రామం కొత్తపేట కు చెందిన తెలుగు అమ్మమ్మ తన అల్లుడు మరియు మనవడితో కలిసి మల్లమ్మ కన్నీరు వైపు గల అడవిలోకి శు క్రవారం సాయంత్రం వంట చెరుకు కలప కోసం వెళ్ళిన తెలుగు అమ్మమ్మ దారీ తప్పిపోయి అడవిలో కనబడ లేదని వారి బంధువుల ఫిర్యాదు మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆత్మకూర్ డీస్పీ రామాంజనేయ నాయక్ సూచనల మేరకు శ్రీశైలం ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. ప్రసాదరావు మరియు వారి సిబ్బంది శ్రీశైలం ఫారెస్ట్ సిబ్బంది బీట్ ఆఫీసర్ ఠాగూర్ మరియు ఫారెస్ట్ ప్రొటక్షన్ వాచర్లు తప్పిపోయిన మహిళ బంధువులు అందరూ కలిసి రాత్రి నుండి గాలించగా శనివారం ఉదయం 10 గంటలకు మిద్దెల గుడి వద్ద ఆమె ఆచూకీ కనుగొనడం జరిగింది. పోలీస్ మరియు ఫారెస్ట్ సిబ్బంది తెలుగు అమ్మమ్మ ను ప్రాణాలతో క్షేమంగా బయటకు తీసుకు రావడం జరిగింది., తెలుగు అమ్మమ్మ ప్రాణాలతో క్షేమంగా రావడం వలన ఆమె కుటుంబ సభ్యులు మరియు బంధువులు చాలా సంతోషపడ్డారు. పోలీసులకు మరియు ఫారెస్ట్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.


## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించిన వైన్ షాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



- డివైఎఫ్ఐ నేతల డిమాండ్

మన గళం,కర్నూలు సిటి : సోమవారం డివైఎఫ్ఐ కర్నూలు న్యూసిటీ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ గారికి వినతిపత్రం ఈ సందర్భంగా నగర కార్యదర్శి హుస్సేన్ భాష మాట్లాడుతూ కర్నూలు నగరంలో వైన్ షాప్ నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్నారన్ని,సిట్టింగ్ కు పర్మిషన్ లేకపోయినప్పటికీ చాలా ప్రాంతాలలో వైన్ షాపు నిర్వాహకులు మందుబాబులు తాగడానికి వీలుగా వైన్ షాపు పక్కనే షెడ్లు వేసి మరి తాగిపిస్తున్నారన్ని ఆయన విమర్శించారు.ఇలా చేయడం వల్ల వైన్ షాపులు నగరంలో చాలా ప్రాంతాలలో మెయిన్ రోడ్ల మీద,ప్రజలు నివసించే ప్రాంతాలలో ఉండటం వలన ప్రజలు ఇబ్బందులకు గురయ్యే పరిస్థితి ఉంది.కాబట్టి అధికారులు తక్షణమే స్పందించి అనధికారికంగా ఏర్పాటు చేసిన పర్మిట్ రూములను ఎత్తివేసి,ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన వైన్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర నాయకులు తరుణ్,ఖాసిం,వలి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం కు పోటెత్తిన భక్తులు.. అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు



మనగళం శ్రీశైలం : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం కు ఆదివారం వీకెండ్ భక్తులు పోటెత్తారు లన్ని కావడంతో దర్శనానికి క్యూలైన్ పూర్తిగా నిండి పోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు అన్ని సౌకర్యాలను కల్పించారు. క్యూ లైన్ లో ఉన్న భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించినట్లు ఆలయ కార్య నిర్వహకధికారి శ్రీనివాసరావు తెలిపారు. అదేవిధంగా స్వామివారికి పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అధికారులు, పూజారులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# పల్లకీ ఉత్సవం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (29.06.2025) రాత్రి శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీలో వేంచేబు చేయించి విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారి సేవగా) జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్స వమూర్తులను పల్లకీ లో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడ శోపచాం పూజలు జరిపించబడ్డాయి. ఆ తరువాత పల్లకీ ఉత్సవం జరిపించబడుతుంది.



# సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (26.06.2025) శ్రీ విశ్వ ఆంజనేయ భజన మండలి, హైదరాబాద్ వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్ధన, లింగాష్టకం, శ్రీశైలం శివమయం, మహేశ్వర పాపవినాశ, శివశివ శంకరా, శంభో హరహర, కైలాసవాసుని, భ్రమరాంబమాతకు జయ మంగళం మొదలైన పలు భక్తిగీతాలను, భజన కీర్తనలను లక్ష్మణ్, అమర్ నాథ్, అశోక్, గోవిందు, ఆంజనేయులు, నరసింహాచారి, నవీన్కుమార్, సత్యనారాయణ తదితరులు ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని యాదగిరి అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు




## ప్రసాదాల తయారీపై ఆందోళన వద్దు



మనగళం శ్రీశైలం: మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులకు విక్రయిస్తున్న ప్రసాదాల తయారీలో ఎలాంటి ఆందోళన వద్దని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు భక్తులకు సూచించారు. లడ్డూలో బొద్దింక వచ్చిందంటూ ఆదివారం ఓ భక్తుడు చేసిన ఆరోపణలో నిజం లేదని ఈవో వివరణ ఇచ్చారు. ఈవో మాట్లాడుతూ దేవస్థానంలో చేసే అన్ని ప్రసాదాలు ఆలయ సాంప్రదాయాలకు అనుగుణంగా, పూర్తి నియమనిష్టలతో తయారు చేస్తామన్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా సీసీ కెమెరాల నిఘాతో. అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. లడ్డూపోటును ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామని చెప్పారు. గతంలో ఇలాగే ఆరోపణలు వస్తే అది అవాస్తవమని నిర్ధారించినట్లు తెలిపారు. క్షేత్ర ప్రతిష్టతను, భక్తుల మనోభావాలను భంగపరిచే విధంగా అవాస్తవాలు చేయడం తగదని, అధికారులకు మనోవేదనను కలుగజేస్తాయని అన్నారు.

## శ్రీశైల దేవస్థానం అన్న ప్రసాదానికి భారీ విరాళం



మనగళం శ్రీశైలం : ఈ రోజు (30.06.2025) దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,000,00/-లను శ్రీ అమిత్ కుమార్ మన్నూర్, గుల్బర్గా, కర్ణాటక వారు విరాళాన్ని అందజేశారు. పర్యవేక్షకులు పి. దేవిక, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్. కోమలికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## జులై 4న లేజర్ రన్ ఎంపిక పోటీలు

మన గళం,కర్నూలు క్రీడలు : జులై 4 వ తేదీన కర్నూలు అవుట్డోర్ స్టేడియం నందు ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి సబ్ జూనియర్ సీనియర్ బాల బాలికల

విభాగాలలో లేజర్ రన్ ఎంపిక పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా మోడరన్ పెంతలన్ సెక్రెటరీ మంచికంటి అవినాష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన క్రీడాకారులు ఈనెల 11 నుంచి 13 వరకు నరసరావుపేటలో జరగబోయే తొమ్మిదవ రాష్ట్ర స్థాయి మోడరన్ పెంతలన్ లేజర్ రన్ పోటీలకు ఉమ్మడి కర్నూలు జిల్లా తరపున శాంతినిత్యం వహిస్తారని తెలిపారు.ఎంపిక పోటీలకు హాజరయ్యే జిల్లా క్రీడాకారులు 50 రూపాయల ప్రవేశ రుస్తుముతో నేరుగా పాల్గొనవచ్చు అన్నారు. మరిని వివరాలకు 9247400100 నెంబర్ కు సంప్రదించవచ్చున్నారు.

## డెంగ్యూ వ్యాధి నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోండి

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జాతీయ డెంగ్యూ మాసోత్సవాలకి సంబంధించిన వాల్ పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నీటి నిల్వ ఎక్కడంటే అక్కడ ఉండడంతో వివిధ రకాల దోమలు పెరుగుతాయని, వీటి ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపిస్తాయన్నారు. దోమల ద్వారా సంక్రమించే వ్యాధులను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు నీటి నిల్వ ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవడంతో దోమలు గుడ్లు పెట్టకుండా ఉంటాయన్నారు.. పారిశుధ్యం, ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ పనులు ప్రతి గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బొండాలు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు, రాతిరుబ్బరోళ్ళు, పనికి రాని ఎయిర్ కూలర్స్ ఉంచుకోవడం వల్ల నీరు చేరి దోమలు పుట్టే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి లోపల, బయట నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. రోడ్ల మీద గుంతలు ఉన్న చోట నీరు చేరి మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున అటువంటి చోట నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. పైప్ లైన్లు లీకేజీ ఉన్న ప్రదేశాల్లో ఫ్లష్ వాటర్ లో మలేరియా, డెంగ్యూ వ్యాధులను విస్తరింప చేసే దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున పైప్ లైన్ లీకేజీ సమస్యలు లేకుండా చూసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, మలేరియా నియంత్రణ అధికారి నూకరాజు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

- కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 135 ఫిర్యాదులు.
- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ



మన గళం,,కర్నూలు క్రైం : కర్నూలు కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని :

1)ఇన్ స్టా గ్రాం లో ఛాటింగ్, వీడియో కాల్స్ చేస్తూ రెండున్నర సంవత్సరాల నుండి పరిచయం ఉంది. నేను లండన్ లో హోటల్ మేనేజర్ గా పని చేస్తున్నాను. కడప జిల్లాకు చెందిన ఒక మహిళ చెన్నైలోని ఇన్ఫోటెక్ లో ఉద్యోగం చేస్తూ ప్రేమించి నట్లు నమ్మించింది, పెళ్ళి చేసుకుంటానని చెప్పింది. ఇరు కుటుంబాలతో బాగా పరిచయం అయింది. డబ్బులు పొదుపు చేసుకుందామని బంగారు , గోల్డ్ కాయిన్స్ వంటివి మొత్తం రూ. 35 లక్షలు తీసుకున్నదని, నేను లండన్ నుండి జూన్ 4 న కర్నూలు కు రావడం జరిగింది. జూన్ 5 నుండి నా మొబైల్ నెంబర్ ను బ్లాక్ చేసి మోసం చేసిందని కర్నూలు , కొత్తపేటకు చెందిన మునీర్ అహమ్మద్ ఖురేషి ఫిర్యాదు చేశారు.

2)కర్నూలు కు చెందిన ఇద్దరు వ్యక్తులు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్, వార్డెన్ ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ. 6 లక్షలు తీసుకొని మోసం చేశారని మంత్రాలయం, మండలం , రచ్చుమర్రి గ్రామానికి చెందిన రాజు, మునిస్వామి ఫిర్యాదు చేశారు.

3)పూణేలో జీకే వర్క్స్ అసోసియేట్ ఇంజనీరింగ్ లో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఇప్పిస్తామని, సంవత్సరానికి 5 లక్షల ప్యాకేజి అని, కడప కు చెందిన అశోక్ కుమార్ రూ. 1 లక్ష 50 వేలు తీసుకొని నకిలీ అపాయింట్ మెంట్ లెటర్ ఇచ్చి, బోర్డు మీటింగ్ , ప్రాజెక్ట్ వర్క్ చేయించి, ట్రైనింగ్ ఇప్పించి మోసం చేశాడని కర్నూలు , మాధవి నగర్ కు చెందిన చంద్రకళ ఫిర్యాదు చేశారు.

4)నా కుమారుడు మధు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి రోజూ వాటిని తీసుకుంటూ తల్లిదండ్రులు అని కూడా చూడకుండా కొడుతూ , వీధిలోని మహిళలను వేధిస్తున్నాడని కల్లూరు మండలం, శివప్ప నగర్ కు చెందిన బోయ రాజమ్మ ఫిర్యాదు చేశారు.

5)జిషింత్ రాణి, శ్రేయస్ లు కలిసి మా ఇద్దరి పిల్లలకి బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ. 4 లక్షల 30 వేలు తీసుకొని బోగస్ కంపెనీలో ఉద్యోగం ఇప్పించి మోసం చేశారని కర్నూల్ , ఉద్యోగ నగర్ చెందిన ఆర్ . ప్రకాష్ రాజు ఫిర్యాదు చేశారు.

6)గత 30 ఏళ్ళుగా ఉన్న రస్తాను ప్రస్తుతం మూసేసి చేసి మమ్మల్నినానా రకాలుగా ఇబ్బందులు పెడుతున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తుగ్గలి మండలం , రాతన గ్రామానికి చెందిన ఆవుల బుడ్డన్న ఫిర్యాదు చేశారు.

7)పత్తికొండ కోర్టు లో ఇంజక్షన్ ఆర్డర్ పెండింగ్ లో ఉన్నా నా పొలంలోకి అక్రమంగా చొరబడి ఆటంకాలు కలిగిస్తున్నారని తుగ్గలి మండలం, తుగ్గలి గ్రామం కు చెందిన మంగలి రంగమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పిఎస్ డిఎస్పి శ్రీనివాసాచారి, సీఐ లు పాల్గొన్నారు.

## జిల్లాలో డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతం చేయండి

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : జిల్లాలో జూలై 1 నుంచి డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించి డెంగ్యూ నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో డెంగ్యూ మాసోత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను జెసి, వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై నెలలో జాతీయ డెంగ్యూ మాస ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఇందుకు ప్రభుత్వం మూడు పద్ధతులను పాటించాలని.. డెంగ్యూ నువ్వు ఓడించడం, నీటిని పరిశీలించడం, శుభ్రం చేయడం మూతల పెట్టడం తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే మలేరియా నివారణకు కూడా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2047 ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని... డెంగు, మలేరియాలను నివారించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పథాలజీ విభాగాన్ని పలిశీలించిక మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్. డా. కె. చిట్టి నరసమ్మ



మన గళం,కర్నూలు వైద్యం : ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పాథాలజీ అండ్ మైక్రో బయాలజీ ఆధ్వర్యంలో కర్నూలు మెడికల్ కాలేజి యందు త్వరలో 7 వ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్న సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ కె . చిట్టి నర్సమ్మ సోమవారం కాలేజీ యందలి పథాలజీ విభాగాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సదస్సుకు వివిధ ప్రాంతాలలో నుండి ప్రముఖ వైద్యులు ఈ సదస్సులో పాల్గొంటారని కావున పథాలజి విభాగం యందు వాల్ పెయింటింగ్ అదేవిధంగా కావలసిన ఏర్పాట్ల గురించి పథాలజీ విభాగాధిపతి డా. బాలేశ్వరి ప్రిన్సిపాల్ కు వివరించారు. ప్రిన్సిపాల్ వెంట ప్రొఫెసర్ హేమలత, అసోసియేట్ ప్రొఫెసర్ డా.రేవతి,డా.సునీత అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.షహనాజ్, డాక్టర్ విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## శాయి సెంటర్ అభివృద్ధిలో చంద్రశేఖర్ కృషి వెలకట్టి లేనిది




మన గళం,కర్నూలు క్రీడలు : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు సెంటర్ అభివృద్ధికి ఇన్చార్జిగా చంద్రశేఖర్ చేసిన కృషి వెలకట్టలేని కర్నూలు, నంద్యాల జిల్లాల డిఎస్డివో లు భూపతిరావు,ఎం.ఎన్. వి రాజులు అన్నారు. సోమవారం జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆవరణలో శాయి కర్నూలు సెంటర్ ఇన్చార్జి గా పదవీ విరమణ చేసిన చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్మెంట్ అనంతరం చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతున్నామన్నారు. చంద్రశేఖర్ స్ఫూర్తిగా తీసుకొని రాబోయే ఇంచార్జ్ క్రీడాకారుల సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు. అనంతరం చంద్రశేఖర్ ను విశ్రాంత శాయి సెంటర్ ఇన్చార్జి దేవేందర్,క్రీడాకారులు తల్లిదండ్రులు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

## స్కూల్ బస్సులు కండీషన్‌లో ఉండాలి.



మనగళం, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలల బస్సులు కండీషన్‌లో ఉండాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మోటార్ ట్రాన్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్ ఎంవి రాజేందర్ , ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కర్నూల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో బస్సుల కండిషన్ ను పరిశీలించారు. డ్రైవర్లకు సిపిఆర్ గురించి, ప్రథమ చికిత్స గురించి తెలియజేశారు. పాఠశాల యాజమాన్యానికి సంబంధించిన బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగిన సీనియర్ డ్రైవర్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బస్సుల కండిషన్, టైర్లు, హెడ్‌లైట్‌లు బాగుండాలని, అత్యవసర సమయంలో పిల్లలు దిగడానికి వీలుగా బస్సు ఫుట్‌బోర్డు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. ఫస్ట్ ఎయిడ్ బాక్సు, అగ్నిమాపక రక్షణ పరికరాలు లేకపోతే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇవ్వ బోమని చెప్పారు. వాహనదారులు లైసెన్స్‌లు తప్పనిసరిగా పొందాలన్నారు కర్నూలు నగరం కు చెందిన 40 స్కూల్ బస్సుల తనిఖీ చేసి, జి.ఓ. 286 ఎఫ్ లోని భద్రత ప్రమాణాలను, నిబంధనలు కచ్చితంగా పాటించాలని తెలిపారు. సిపిఆర్, ప్రథమ చికిత్స గురించి స్కూల్ బస్సు డ్రైవర్లకు నేర్పించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

## వైఎస్ఆర్సిపి పార్టీలో చేరిన యువకులు



మనగళం, కర్నూలు :మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి సమక్షములో సోమవారం 2 వ వార్డ్ కి చెందిన యువకులు ఈశ్వర్, భరత్, వారి మిత్రబృందంకి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి చేస్తామని యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలా ఈశ్వర్, భరత, దినేష్, నరేంద్ర, వివేక్ తదితరులు ఉన్నారు

## కె.వి.సుబ్బారెడ్డి కళాశాలలో మాక్ పార్లమెంట్ కార్యక్రమం

-ముఖ్య అతిథిగా హాజరైన రాజ్యసభ మాజీ సభ్యుడు టీ.జీ.వెంకటేష్





మన గళం,కర్నూలు సిటి : దేశంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో నగర శివారులోని డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాలలో ఏర్పాటుచేసిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు గీతామాధురి, నిర్మల కిషోర్, బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు రామస్వామి, డాక్టర్ కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె.వి. సుబ్బారెడ్డి, కార్పొరేటర్ శ్రీమతి పద్మలత రెడ్డి తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ స్పీకర్ గా వ్యవహరించారు. కార్యక్రమం అనంతరం రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనం నుండే పార్లమెంటు లాంటి అత్యున్నత చట్టసభలపై అవగాహన కల్పించడం అభినందనీయం అన్నారు .దేశంలో రాజ్యాంగాన్ని పార్లమెంటు నడుపుతుందని ఆయన వివరించారు. పార్లమెంటులో దేశానికి అవసరమైన కీలకమైన బిల్లులు ఆమోదించడంతోపాటు దేశ భవిష్యత్తు ఉద్దేశించి అంశాలను చర్చిస్తుందని, ఎక్కడైనా పొరపాట్లు జరిగితే దానిని ఎదిరించేందుకు అవసరమయ్యే నిర్ణయాలు తీసుకుంటుందని చెప్పారు. ఈ విషయాన్ని భావిభారత పౌరులు అయిన విద్యార్థులు చిన్నతనం నుంచే తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని వివరించారు.. పార్లమెంటులో అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకుల మధ్య జరిగే ఆవేశపూరిత చర్చలపై ప్రజల్లో అపోహలు ఉన్నాయని, వాటిని తొలగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష, అధికార పార్టీల మధ్య కేవలం విషయం పరంగా వాదనలు ఉంటాయని, పార్లమెంటు వాయిదా పడిన వెంటనే అందరూ స్నేహితులుగా కలిసిమెలిసి వెలుగుతారని ఆయన వివరించారు. పార్లమెంటులో అధికార పార్టీ నాయకులు ఆవేశంగా మాట్లాడితే వారికి సంబంధించిన కార్యకర్తలు ,ప్రతిపక్ష పార్టీ నాయకులు ఆవేశంగా మాట్లాడితే వారికి సంబంధించిన కార్యకర్తలు ఆవేశానికి లోనవుతుంటారని, అలాంటి అపోహలకు గురి కావద్దని వివరించారు. పార్లమెంటులో ప్రవేశపెట్టి ప్రతి బిల్లుపై కూలంకషంగా చర్చ జరుగుతుందని చెప్పారు. పార్లమెంటులో ప్రతి శాఖకు సంబంధించి స్టాండింగ్ కమిటీ ఉంటుందని, తాను కూడా ఆరు శాఖల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆయా శాఖలకు సంబంధించి పార్లమెంటు స్టాండింగ్ కమిటీలు పూర్తిస్థాయి నివేదికను రూపొందించి ప్రభుత్వానికి అందజేస్తాయని తెలిపారు. మొక్కై వంగనిదే.. మానై వంగదు అనే సామెతను గుర్తు చేస్తూ విద్యార్థి దశలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇక విద్యార్థులను ఉద్దేశించి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఏదైనా విషయంపై కమిట్మెంట్ తీసుకుంటే అది చేయగలమా లేదా అన్నది ఆలోచించిన తర్వాతే తీసుకోవాలని సూచించారు. లేదంటే ఎదుటివారిలో తప్పుడు అభిప్రాయం కలుగుతుందని తెలియజేశారు. జీవితంలో ఎవరూ కూడా ఆశించి పని చేయరాదని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో నిజమే మాట్లాడాలని, న్యాయంగా బతకాలని ఆయన సూచించారు. ఎవరైనా తప్పు చేస్తే ఆ విషయాన్ని ఇతరులతో చర్చించకుండా నేరుగా ఆ వ్యక్తితోనే పొరపాటు సరిదిద్దుకోమని సూచించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ విద్యార్థులకు కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు చెప్పిన వారికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.

## రిలే నిరహార దీక్షకు సంఘీభావం తెలిపిన నాగిని రవి సింగారెడ్డి




మనగళం, నంద్యాల :రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ అన్ని మున్సిపాలిటీల పరిధిలో సమ్మె చేపడుతున్నారు. ఇందులో భాగంగా నంద్యాల మున్సిపాలిటీ ఎదురుగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి సతీమణి వైసీపీ నేత నాగిని రవి సింగారెడ్డి మరియు వైసీపీ మహిళా కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు కలిసి సమ్మె చేస్తున్న ఇంజినీరింగ్ వర్కర్ లకు సంఘీభావం తెలిపారు. అనంతరం నాగిని రవి సింగారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటే అభివృద్ధిలో పారిశుద్య , ఇంజనీరింగ్ వర్కర్ల ప్రాముఖ్యత ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ఇంజనీరింగ్ వర్కర్ల న్యాయమైన డిమాండ్ లను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పని చేశారని వారి జీతభత్యాలు పెంపు చేయడం జరిగిందన్నారు. ఇంజనీరింగ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.


# ఉచిత చెవి,ముక్కు గొంతు చర్మవ్యాధుల శిబిరం

**– రెండు రోజులు ఉచిత వినికిడి వైద్య చికిత్సా శిబిరం**

మనగళం, నంద్యాల పట్టణంలోని తిరుమల పునీత్ ఆసుపత్రిలో ఉచిత ,చెవి,ముక్కు,గొంతు,చర్మ వ్యాధుల వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు వైద్యులు హరిత,అనిల్ కుమార్ లు పేర్కొన్నారు.సంజీవనగర్ గేట్ సమీపంలోని తిరుమల పునీత్ ఆసుపత్రిలో రేపు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్టు వారు మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేస్తున్నామని అన్నారు. ఈ శిబిరంలో చెవిలో చీము కారి,వినికిడి సమస్యలు, ముక్కు దిబ్బడ, దూలం వంక, సైనసైటిస్, తుమ్ములు,ముక్కులో నీరు కారుట, ముక్కులో కోసులు, కండలు, గలిగేలు, గొంతుసమస్యలు, లేజర్ హెయిర్ రిమూవర్,డెరమరోరల్ ఫింపుల్ స్కార్, పులిపిర్లు, ముఖం పై గుంతలు,తెల్ల పొడలు, అవాంచిత రోమాలు లేజర్ పద్ధతి ద్వారా తొలగించుట తో పాటు రెండురోజులు వినికిడి పరీక్షలు, 3 సంవత్సరాలు లోపు పిల్లలకు మాటలు రానివారికి స్పీచ్ థెరపీ పరీక్షలు అనంతరం చెవిటి మిషన్ అవసరం అయినవారికి 30 శాతం రాయితీ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంత వసూలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పదవీ విరమణ చేసిన శ్రీ ఎస్ ఏ ఎం దాసుకి ఘనంగా సన్మానించడం జరిగినది





ఈరోజు కర్నూల్ ప్రభుత్వ వాహనం డ్రైవర్ల సంఘ భవనము నందు కర్నూల్ జిల్లా వెల్దుర్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు జూనియర్ సహాయకుడిగా ఈ దినము పదవీ విరమణ చేసిన శ్రీ ఎస్ ఏ ఎం దాసు గారికి ఘనంగా సన్మానించడం జరిగినది ఈ సమావేశము నందు వీరు చేసిన సేవలు గురించి జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ పి నిర్మల మేడం గారు అధికారులు కొనియాడిరి మరియు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వెల్దుర్తి సి డి పి ఓ శ్రీ పి లుక్ గారు మరియు ప్రాజెక్టు సూపర్వైజర్స్ వారి సేవలు గురించి ప్రశంసించడం జరిగినది తదుపరి సన్మాన గ్రహీత శ్రీ ఎస్ ఏ ఎం దాసుగారు జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ రాకముందు ప్రభుత్వ వాహన డ్రైవర్ గా మరియు ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం నందు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మరియు మరియుమరియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా అతను చేసిన సేవలు గురించి జిల్లా అధ్యక్షుడు మరియు ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జాతీయ అధ్యక్షుడు వై నాగేశ్వరరావు గారు మరియు ప్రధాన కార్యదర్శి ఎస్ మక్బూల్ గారు. అసోసియేట్ అధ్యక్షులు ఇబ్రహీం గారుమరియు కార్యవర్గ సభ్యులు గౌస్ బాషా. అలీ భాష. రమేష్. దాదాభాష డి ఆర్ డి ఏ గౌస్.అంజద్ భాష పూలమాలతో ఘనంగా సన్మానించి వారు చేసిన ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం సంఘంలో చేసిన సేవలు మరువలేని జిల్లా అధ్యక్షుడు వై నాగేశ్వరరావు కార్యవర్గ సభ్యులు కొనియాడారు మరియు జిల్లా కోర్టు నందు డ్రైవర్గా విధులు నిర్వహించి మద్దిలేటి గారు పదవి విరమణ చేసినారు వీరికి పూలమాలతో సత్కరించినారు

# ఒకే మ్యాచ్‌లో 19 వికెట్లు..!

మన గళం: ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 19 వికెట్లు తీయడం అనేది క్రికెట్ చరిత్రలో అత్యంత అరుదైన ఘట్టం. ఇది కేవలం బౌలర్ నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, అతని సహనం, వ్యూహాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ రికార్డును ఇప్పటివరకు ఏ బౌలర్ కూడా అధిగమించలేకపోయాడు. క్రికెట్ చరిత్రలో ఎన్నో అద్భుతాలు, మరెన్నో రికార్డులు నమోదయ్యాయి. కొన్ని రికార్డులు బ్రేక్ అయితే, మరికొన్ని మాత్రం పదిలంగా ఉండిపోతాయి. అలాంటి అభేద్యమైన రికార్డులలో ఒకటి 69 సంవత్సరాల క్రితం ఇంగ్లండ్ ఆఫ్-స్పిన్నర్ జిమ్ లేకర్ సృష్టించిన ఒకే మ్యాచ్‌లో 19 వికెట్లు పడగొట్టడం. ఇది టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఒక మైలురాయి, ఈ రికార్డును బద్దలు కొట్టడం ఇప్పటికీ అసాధ్యంగానే మిగిలిపోయింది. యాషెస్ సిరీస్ సాక్షిగా.. 1956 యాషెస్ సిరీస్ ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య తీవ్ర పోటీకి వేదికైంది. సిరీస్‌లో భాగంగా ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్‌లో జరిగిన నాల్గవ టెస్ట్ మ్యాచ్ లేకర్ కెరీర్‌లో, అలాగే క్రికెట్ చరిత్రలోనే చిరస్మరణీయం. మొదటి మూడు టెస్టుల్లో ఇరు జట్లు ఒక్కో విజయం సాధించి, ఒకటి డ్రాగా ముగియడంతో సిరీస్ 1-1తో సమంగా ఉంది. ఈ మ్యాచ్ సిరీస్ విజేతను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుందని భావించారు. లేకర్ ప్రదర్శనతో అంతా మాయం.. ఈ మ్యాచ్‌లో జిమ్ లేకర్ అద్భుత ప్రదర్శన కనబరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో 37 పరుగులిచ్చి 9 వికెట్లు పడగొట్టి ఆస్ట్రేలియాను 84 పరుగులకే ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. ఇది ఒక అద్భుతమైన ప్రదర్శన, కానీ రెండో ఇన్నింగ్స్‌లో అతను సృష్టించిన రికార్డు అసాధారణం. రెండో ఇన్నింగ్స్‌లో లేకర్ 53 పరుగులిచ్చి 10 వికెట్లు తీసి చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 10 వికెట్లు తీసిన మొదటి బౌలర్‌గా నిలిచాడు. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి మొత్తం 19 వికెట్లు పడగొట్టి, టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా రికార్డు సృష్టించాడు. రికార్డు ప్రాముఖ్యత.. ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 19 వికెట్లు తీయడం అనేది క్రికెట్ చరిత్రలో అత్యంత అరుదైన ఘట్టం. ఇది కేవలం బౌలర్ నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, అతని సహనం, వ్యూహాన్ని కూడా ప్రతిబింబిస్తుంది. ఈ రికార్డును ఇప్పటివరకు ఏ బౌలర్ కూడా అధిగమించలేకపోయాడు. ఆధునిక క్రికెట్‌లో బ్యాట్స్‌మెన్ ఆధిపత్యం చెలాయిస్తున్న తరుణంలో, ఈ రికార్డు మరింత విలువైనదిగా నిలుస్తుంది. జిమ్ లేకర్ సాధించిన ఈ అద్భుత రికార్డు క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది.

# విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం

మనగళం, నంద్యాల జిల్లా కేంద్రంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ఫిర్యాదిదారుల నుంచి 160 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని , ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని , నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులతో చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేయడం, పొలం తగాదాలు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

ఫిర్యాదులలో ప్రధానంగా

శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామానికి చెందిన బండి స్వామిదాస్, మహదేవపురం గ్రామ పొలిమేరలోని తన 5 ఎకరంల పొలముకు, రుద్రవరం మండలం కోటకొండ కొత్తూరు గ్రామానికి చెందిన పగిడి చంద్రపాల్ పొలంలో నుండి రస్తా ద్వారా గత 60 సంవత్సరముల నుంచి రాకపోకలు జరుపుతున్నామని, పగిడి చంద్రపాల్ ఈ సంవత్సరం నుండి నా పొలం గుండా వెళ్లడానికి వీలులేదు అని మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాడని ఎస్పీ గారికి ఫిర్యాదు చేశారు. పాణ్యం మండలం, తమ్మరాజు పల్లి గ్రామానికి చెందిన పుల్లయ్య గురువయ్య అను రైతులకు 2024 లో బేయర్ కంపెనీకి చెందిన ఏజెంట్లు జగన్, శ్రీరాములు, వెంకటరమణ అనువారు మొక్కజొన్న సీడ్ విత్తనాలు ఇప్పించి పండిన తర్వాత క్వింటల్ కు 3500 ప్రకారం కొంటామని, నష్టం వస్తే ఎకరానికి 70000 నుండి 80000 రూపాయలు నష్టపరిహారం ఇస్తామని చెప్పి మా చేత పంట వేయించారు, పంట నష్టం వచ్చిందని నష్టపరిహారం ఇవ్వమని అడగగా ఈరోజు ఇస్తాం




రేపు ఇస్తామని గత ఎనిమిది నెలల నుండి చెప్పుకుంటూ వస్తున్నారు కానీ ఇవ్వలేదు మమ్మల్ని మోసం చేసిన కంపెనీ పై తగు చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయగలరని ఎస్పీ కి పిర్యాదు చేసారు. అలాగేఅనంతపురం జిల్లా తాడిపత్రి మండలానికి చెందిన దాసరి చిన్న రవి అనే వ్యక్తికి కొలిమిగుండ్ల మండలం, కంభవారిపల్లె గ్రామానికి చెందిన వడ్డే శంకర్ నారాయణ రైల్వేలో టిసి ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 14 లక్షల రూపాయలు డబ్బులు తీసుకుని, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేశాడని, డబ్బులు ఇవ్వమంటే, ఇవ్వడం లేదని జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన విద్యాసంస్థలపై గుర్తింపు రద్దు చేయాలి

**– పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ**

మనగళం, నంద్యాల జిల్లాలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తమ ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు రఫీ డిమాండ్ చేశారు. సోమవారం నాడు నంద్యాల పట్టణంలో పద్మావతి సర్కిల్ వద్దపి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ, జిల్లా ఉపాధ్యక్షులు షైక్ షాహిద్ మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు.జిల్లాలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.అలాగే ప్రభుత నిబంధనలు మేరకు 25 శాతం ఉచిత విద్యను ప్రభుత్వం కేటాయించిన పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించాల్సిన విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలను భేఖాతారు చేస్తున్నారని ఆరోపించారు. గుర్తింపు పొందిన ప్రతి జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల రాయితీలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉండడం వలన విద్యను అంగడి సరుకుగా మారుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి అక్రమ ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో




పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో అక్రమ ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో.పి.డి.ఎస్.యు జిల్లా ఉపాధ్యక్షులు షైక్.షాహిద్, నంద్యాల టౌన్ నాయకులు ధను, బాలు,వినయ్, కిరణ్, హరి, నవీన్, మజీద్, తదితరులు పాల్గొన్నారు

# వైద్యుల సేవలు ప్రశంసనీయం: కలెక్టర్ రాజకుమారి

మనగళం, నంద్యాల ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినోత్సవం సందర్భంగా స్థానిక జయంతా ఫంక్షన్ హాల్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ముఖ్యఅతిథిగా గౌరవ అతిథులుగా ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ బాలరాజు,రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ నర్సింగ్ హెూమ్స్ అధ్యక్షులు ఏవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ రాజకుమారి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బి. సి.రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎంఏ వైద్యుల దినోత్సవ పురస్కారాలను ప్రముఖ కవి, రచయిత ప్రొద్దుటూరు కు చెందిన డాక్టర్ డాక్టర్ కోడూరు ప్రభాకర్ రెడ్డి, నంద్యాల వైద్యులు డాక్టర్ మురళి ధర్ రావు, డాక్టర్, డాక్టర్ శరత్ చంద్ర రెడ్డి, డాక్టర్ శేష ఫణి,డాక్టర్ జ్యోతి వాణి, డాక్టర్ ఆశాలత,డాక్టర్ సరిత, సామాజిక సేవలకు జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పి.వి. రమణయ్య, చిత్తలూరి రామ చంద్రయ్య లకు కలెక్టర్ రాజకుమారి అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ వైద్యులు రోగి ప్రాణాలు కాపాడడానికి తమ శాయ శక్తుల ప్రయత్నం చేస్తారని, వైద్యో నారాయణో హరి గా భారత సంస్కృతిలో చెప్పారన్నారు. కోవిడ్ సమయంలో వైద్యులు తమ ప్రాణాలు ఫణంగా పెట్టి చేసిన సేవలు సమాజం ఎన్నటికి మరువదన్నారు. వైద్యులు మానవతా దృక్పథంతో సేవలందించాలని పిలుపునిచ్చారు. నంద్యాల వైద్యులు సేవా దృక్పథంతో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు.

డాక్టర్ బాల రాజు,డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ దేశంలో 1928లో ప్రారంభించబడిందని ఇప్పుడు 35 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో 1750 బ్రాంచీలలో నాలుగు లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద వృత్తి స్వచ్ఛంద సంస్థ ఐఎంఏ అని అన్నారు.దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి కృషి చేస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 100 బ్రాంచ్ లలో ఇరవై రెండు వేల మంది ఐఎంఏ సభ్యులు అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని ,వీరి రక్షణ చట్టాన్ని రాష్ట్రంలో మరింత కఠిన తరం చేయాల్సిన అవసరం ఉందని అదేవిధంగా జాతీయస్థాయిలో కూడా వైద్య రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. కలెక్టర్ రాజకుమారిని నంద్యాల వైద్యులు ఘనంగా సత్కరించి అభినందించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు, వైద్యుల కుటుంబ సభ్యులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్షులు



డాక్టర్ మధుసూదన రావు కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ బాలరాజు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి,ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ ,నంద్యాల శాఖ మహిళా విభాగ నాయకులు డాక్టర్ నర్మద ,డాక్టర్ నాగమణి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ శైలజ, డాక్టర్ సునీత, డాక్టర్ లలిత అధిక సంఖ్యలో వైద్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. వైద్యుల దినోత్సవ నిర్వహణకు డాక్టర్ హరినాధ రెడ్డి, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డాక్టర్ సంజీవ్ కుమార్, డాక్టర్ సరిత, డాక్టర్ రామ సుబ్బారెడ్డి, డాక్టర్ రూపేంద్ర నాథ్ రెడ్డి సహకారం అందించారు.

# ఏపీ మోడల్ స్కూల్ రహదారిని పున:నిర్మాణం చేయాలి ఏఐఎస్ఎఫ్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్ రోడ్డును పున:నిర్మాణం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో %వీజూ% 2 తామూర్ బాషా సార్ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ గారిని కలసి ఏపీ మోడల్ స్కూల్ రోడ్డులో గుంతలను పూడ్చి రోడ్డును పున:నిర్మాణం చేయాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ గారికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ కోడుమూరు మండలంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చాలా మంది విద్యార్థిని, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. స్కూలుకు వెళ్లే రహదారి చాలా అంటే చాలా గుంతలు, గుంతలు పడడంతో అక్కడికి వెళ్లేందుకు విద్యార్థిని- విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా అవస్థలు పడుతూ వెళ్తున్నారన్నారు. కొందరు విద్యార్థులు నడుచుకుంటూ స్కూల్ కి వెళ్లే పరిస్థితి ఏర్పడింది పట్టణానికి చాలా దూరంలో ఉన్నప్పటికీ కొంతమంది విద్యార్థిని విద్యార్థులు రహదారి పరిస్థితి చూసి వారి చదువులు మధ్యలోనే ఆపేసి, తల్లిదండ్రులతో కలిసి వలసకు వెళ్లే పరిస్థితి ఏర్పడుతుంది. కావున విద్యార్థి ఉజ్వల భవిష్యత్తును తమరి దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఏపీ మోడల్ స్కూల్ రహదారిని పరిధిలోని ఉన్న గుంతలను పూడ్చి రహదారిని పున:నిర్మాణం చేయాలని వారు కోరారు లేనిపక్షంలో విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో కలిసి అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనల కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ నాయకుల



సమస్యలు విన్న జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ గారు స్పందిస్తూ సమస్యలన్ని త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఎస్.అల్తాఫ్ బాషా తదితరులు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310